17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 18 నవంబర్ 2023
పేజీలు : 17

## ఇందిరమ్మ రాజ్యంతోనే ఇంటింటి సౌభాగ్యం

కల్వకుర్తిలో కాంగ్రెస్‌ని గెలిపించి అభివృద్ధిని సాధించుకుందాం : కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి



2 లో

## యాదృచ్ఛీకీకరణ ఆధారంగా

### బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల పంపిణీ

మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( నవంబర్ 17)ః జిల్లాలో యాదృచ్ఛికీకరణ (ర్యాండమైజేషన్) సంఖ్యను ఆధారంగా తీసుకొని అవసరమైన నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ జిల్లా ఎన్నికల అధికారి తన ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లాలోని గుర్తింపు పొందిన ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఇందులో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి అదనపు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను ర్యాండ మైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయింపు చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 735 బ్యాలెట్ యూనిట్లు - 5 కంట్రోల్ యూనిట్లు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించి 12 బ్యాలెట్ యూనిట్లు-12 కంట్రోల్ యూనిట్లు, కూకట్పల్లి నియోజకవర్గానికి సంబంధించి 525 బ్యాలెట్ యూనిట్లు అవసరమవుతాయన్నారు. వీటిని ర్యాం డమైజేషన్ చేసి అందచేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు, అధికారుల సమక్షంలో అదనపు బ్యాలెట్ యూనిటు, కంట్రోల్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ కార్యక్రమం నిర్వహించారు. మిగతా 3లో

## బీఆర్ఎస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు

- నా హయాంలోనే కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి
- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..పార్టీ 6 గ్యారంటీలను అమలు చేస్తాం
- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల అభ్యున్నతి
- టీపీసీసీ అధ్యక్షుడు, కొడంగల్ కాంగ్రెస్ అభ్యర్థి ఏ.రేవంత్‌రెడ్డి





బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్, (నవంబరు 17): బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని టీపీసీసీ అధ్యక్షుడు, కొడంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ విజయభేరి సమావేశాల్లో భాగంగా వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్‌పేట్, దుద్యాల, కొత్తపల్లి మండలాల్లో నిర్వహించిన కార్నర్ సమావేశాల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. తన హాయంలోనే కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని, స్థానిక ఎమ్మెల్యే మంజూరైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ తానే అభివృద్ధి చేశానని చెప్పుకోవడం హాస్యస్పదంగా ఉందన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ ప్రకటించిన 6 గ్యారంటిలను అధికారంలోకి వచ్చాక అమలు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోజూఏ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, భూములకు పట్టాలు పంపిణీ జరిగిందన్నారు. వికారాబాద్-కృష్ణా రైల్వేలైన్‌ను పూర్తి చేస్తామన్న బీఆర్ఎస్ హామీ ఏమైందని ప్రశ్నించారు. మిగతా 3లో

## కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పాకులాట

- 70 ఏళ్లుగా ప్రజలను మోసం చేసి అధికారం అనుభవించిన కాంగ్రెస్
- మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్
- ఎన్నికలప్పుడే అడ్డగోలు హామీలు
- కాంగ్రెస్ ఆరు గ్యారంటిలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు -బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య



చేవెళ్ల,(షాబాద్) మేజర్‌న్యూస్ (నవంబర్ 17) ః కాంగ్రెస్ పార్టీ 70ఏళ్లుగా ప్రజలను మాయమాటలు చెప్పి అధికారం అనుభవించారే తప్పా ప్రజలకు చేసిందేమిలేదని, మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. షాబాద్ మండల పరిధిలోని అంతారం, కేసారం, కక్కులూర్, సర్దార్‌నగర్, కుర్వగూడ, బోడంపహాడ్, మన్మర్రి, అప్పారెడ్డిగూడ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....



## నందిగామ మండలంలో ఎన్నికల పరిశీలకుల సందర్శన





నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 17):నందిగామ మండలాన్ని శుక్రవారం తెలంగాణ ఎన్నికల పరిశీలకులైన ఐఏఎస్ అధికారి చంద్రకాంత్‌తో పాటు పోలీసు అధికారి అజిత్‌సింగ్ యాదవ్‌లు సందర్శించారు. ఈసందర్భంగా సంబంధిత అధికారులతో ఎన్నికల బందోబస్తు, పోలీంగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది కేటాయింపు తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పోలీంగ్ కేంద్రాలను పరిశీలించారు. వారి వెంట మండల ఎన్నికల అధికారులు , సిబ్బంది ఉన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంతోనే ఇంటింటి సౌభాగ్యం





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామ పంచాయతీలలో శుక్రవారం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని చీపు నుంతల, తుమ్మల కుంట, సడక్‌తాండ, రోడ్డు మీది తాండ, చీకటి కుంట తాండాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, వైఎస్ఆర్ టిపి నాయకులు చీమర్ల అర్జున్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్సీ కసిరెడ్డి గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే ప్రతి ఎకరాకు సాగునీరు తీసుకోస్తాననీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట వేశారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో చీపునుంతల సర్పంచ్ బండి రఘుపతి, గ్రామ వార్డు సభ్యులు, అదేవిధంగా మండల పరిధిలోని పడకల్ గ్రామం నుండి పెద్ద ఎత్తున దాదాపు 300మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చీపునుంతల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే మహిళలకు పూర్తి స్వేచ్ఛతో పాటు అనేక ఆర్థిక లాభం, ఇతర సౌకర్యాలు, సమకూరుతాయని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500, టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పేద మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలుచేస్తామన్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రైతుకు ఏడాదికి రూ.15 వేలు, కౌలు రైతుకూ ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు, వరి పంటకు క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి వెల్లడించారు. వరి పండించే రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్,గృహజ్యోతి పథకం– ఈ పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌చేయూత పథకం– పేదలకు రూ.10 లక్షల ఆరోగ్య బీమా, నెలకు రూ.4 వేల పెన్షన్‌ఇందిరమ్మ ఇళ్లు – పేదల ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు సాయం, యువ వికాసం– విద్యార్థులకు రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం జరుగుతుందని తెలిపారు.కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపిస్తే ఇంకా మరెన్నో పథకాలు పేదలకు మహిళలకు అందుతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, వైఎస్ఆర్‌టిపి కల్వకుర్తి ఇన్‌చార్జ్ చీమర్ల అర్జున్‌రెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ చెన్నకేశవులు, మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, గ్రామస్థులు , మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**– బీజేఎంసీలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు చేదు అనుభవం – ప్రచారంలో ఎమ్మెల్యేను అడ్డుకున్న స్థానికులు**



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కిస్మత్‌పూర్ ఓల్డ్ విలేజ్‌లోని పోచమ్మ దేవాలయం నుంచి మొదలై బీజేఎంసీ నుంచి మాచన్‌పల్లి వరకు రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. ప్రజలు ఓటు వేసి బీజేపీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ బొర్ర రాందాస్, కార్పొరేటర్లు చంద్రశేఖర్, శ్రీనాథ్, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, నిఖిల సంగారెడ్డి, అస్లాంబిన్ అబ్దుల్లా, సాగర్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మలాకీ రత్నం, వెంకట్‌రెడ్డి, జగదీష్, మార్కెటింగ్ అగ్రికల్చర్ డైరెక్టర్ సాయిబాబా, రాజు, సీనియర్ నాయకులు, పాండు, నాగరాజు, సయ్యద్ ఖాజ, రజాక్, గోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



బీజేఎంసీలో ఎమ్మెల్యేకు చేదు అనుభవం...

ఎన్నికల సమయం దగ్గరవుతున్న తరుణంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు నిరసనల సెగ ఎక్కువవుతుంది. రెండు రోజుల క్రితం వట్టినాగులపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులను గ్రామస్తులు అడ్డుకుంటే స్వయాన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ రంగంలోకి దిగి అక్కడి విప్రో బాధితులకు నచ్చజెప్పి ఒప్పించే సరికి అక్కడివారు స్తబ్దంగా ఉన్నారు. తాజాగా బీజేఎంసీ పరిధిలోని బండ్లగూడ కృష్ణనగర్ కాలనీలో నివాసాల మధ్యలో షాపును అడ్డుకోవాలని స్థానికులు ఎమ్మెల్యే కాన్వాయ్‌ను అడ్డుకొని నిరసన తెలిపారు. మద్యం షాపును ఏర్పాటు చేస్తున్నారని, ఈ మదయం షాపును వెంటనే ఈ ప్రాంతంలో నుంచి తరలించాలని ఎమ్మెల్యేను అడ్డుకొని స్థానికులు నినాదాలు చేశారు. తమ ప్రాంతంలో నూతన రోడ్డు వేయమంటే నూతనంగా మద్యం షాపును ఏర్పాటు చేస్తున్నారని స్థానికులు ఆగ్రహించారు.

# జైపాల్ యాదవ్ గెలువు కోసం కుమార్తెల ఇంటింటి ప్రచారం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 17 : కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు మున్సిపాలిటీలోని పలు వార్డు లలో కల్వకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి గుర్క జైపాల్ యాదవ్ గెలువు కోసం ఆయన కుమార్తెలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గుర్క జైపాల్ యాదవ్ కుమార్తె సంగీత, జ్యోతి, వాణిల ఆధ్వర్యంలో ప్రచారాన్ని ఉధృాఎతం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా పథకాలను గడపగడపకు వెళ్లి వివరించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు.

## కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పాకులాట



**మొదటిపేజీ తరువాయి...** బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందని, మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తే కేసీఆర్ రాష్ట్రాన్ని ఆదర్శంగా, అద్భుతంగా తీర్చిదిద్దుతారని తెలిపారు. కాంగ్రెస్ నేతలు 70ఏళ్లుగా అధికారంలో ఉండి ప్రజలకు మాయమాటలే చెప్పారు తప్పా ఎలాంటి మేలు చేయలేదని మండిపడ్డారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు అవకాశం కల్పిస్తున్నారని, సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. దళితవర్గాల అభ్యున్నతి కోసం దళితబంధు మహోన్నతమైన పథకం చేపట్టి దళితుల కుటుంబాల్లో వెలుగులు నింపారని తెలిపారు. రాబోయే కాలంలో దళితులకు మరిన్ని అవకాశాలు ఉంటాయని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఆసరా పింఛన్లు రూ.5వేలు, రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిలా కోసం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పెట్టి ఇంటి పెద్ద కొడుకులా ఉన్నారని చెప్పారు.కాంగ్రెస్ కర్నాటకలో ఇచ్చిన హామీలకే దిక్కులేదని, తెలంగాణలో ఆరు గ్యారంటిలను ప్రజలు ఎలా నమ్ముతారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కేసీఆర్ పాలనలో రూపురేఖలే మారాయన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఉద్యమకారుడు దేశమల్ల ఆంజనేయులు, సర్దార్‌నగర్ మార్కెట్‌కమిటీ చైర్మెన్ నర్సింగ్‌రావు, సహకార సంఘం చైర్మెన్ శేఖర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, నర్సింహ్మారెడ్డి, వెంకటయ్య, బీఆర్ఎస్ జిల్లా లీగల్ అడ్వైజర్ పీసరి సతీష్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీ పథకాలే కాంగ్రెస్ గెలుపుకు సోపానాలు

**★ప్రజలంతా కాంగ్రెస్‌ను నమ్మి ఓటువేసి గెలిపించాలని**

**★నిరుపేదల ఇంటి నిర్మాణ కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం**

**★కళ్యాణమస్తుతో పాటు నవ వధువుకు తులం బంగారం కానుకగా ఇస్తాం**

**★అధికార పార్టీ మాయమాటలు నమ్మితే మరోమారు మోసపోతాం : ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్.**



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): ప్రజా స్వామ్యంలో పాలకులు ఎప్పుడూ ప్రజలకు సేవకులే నని, ప్రజలంతా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని నమ్మి ఓట్లేసి గెలిపించాలని ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం. శివశంకర్ గౌడ్ కోరారు. శుక్ర వారం చేగూరు గ్రామంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ శివశంకర్‌గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా అన్నివర్గాల ప్రజలంతా కాంగ్రెస్‌కు అండగా నిలిచి మోసపూరిత పాలకులను గుణపాఠం చెప్పాలన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి అహర్నిషలు తపించే కాంగ్రెస్ అభ్యర్థి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని శివశంకర్‌గౌడ్ కోరారు. ప్రజల సొమ్మును దోచుకుంటూ దాచుకుంటూ కుటుంబ పాలనకే పరిమితమైన నియంత ప్రభుత్వాన్ని ప్రజలు ఈ ఎన్నికల్లో ఇంటికి సాగనంపాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.కష్టం ఉన్నచోట కాంగ్రెస్ ఉంటుందని కాంగ్రెస్‌తోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ అంగ బలంతో స్థానిక ప్రజాప్రతినిధులను, నాయకులను , యువజన సంఘాల నాయకులను తమ వైపు తిప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లదని చెప్పారు. కొందరు నాయకులు వ్యక్తిగత కక్ష సాధింపు దిశగా బెదిరింపులతో, డబ్బులతో , మభ్యపెట్టిన ఓటర్లు అందరూ ఎవరికీ వేయాలో డిసైడ్ అయి ఉన్నారని ఆరు నూరైనా నూరు ఆరైనా ఈ ఎన్నికల్లో వీర్లపల్లి శంకర్ భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజల్లోనే ఉంటా... ప్రజలకే సేవచేస్తా....

**● సేవే నా ఊపిరి ● మరోక్క అవకాశం ఇవ్వండి మరింత అభివృద్ధి చేస్తా ● వికారాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్**


మాట్లాడుతున్న ఆనంద్.



మర్పల్లి,మేజర్‌న్యూస్ (నవంబర్17)ః అప్పుడు,ఇప్పుడు సేవే నా ఊపిరని ప్రజలకుసేవచేసేది నా ఊపిరి ఉన్నంత వరకు సేవ చేస్తానని మళ్ళి ఎమ్మెల్యేగా ఓ సారి మళ్ళి దీవించండని వికారాబాద్ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కోన్నారు.శుక్రవారం ఆయన మర్పల్లి మండలంలోని జెంషాదాపూర్, కట్టెపాడ్ తాండాలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ.... అప్పుడు,డాక్టర్‌గా ప్రజలకు సేవచేశానని, ఇప్పుడుఎమ్మెల్యేగా సేవ చేస్తూన్నాని నా జీవితకాలం ప్రజలకు సేవ చెయ్యడమే నా లక్ష్యమని మళ్ళి ఈసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కోన్నారు.ముందున్న పథకాలే కాకుండా మరో నాలుగు కొత్త పథకాలైనా సౌభాగ్యలక్ష్మీ,సన్న భియ్యం,400 గ్యాస్,పెన్షన్‌లు 5000 చేసి పేద ప్రజలకుఆదుకోవడమే తమ ప్రభూత్వ లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికిపట్లూర్ సర్పంచ్ ఇందిరఅశోక్‌లు అధ్యక్షతన వహించారు.వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ కాలంలో ఎక్కడ అభివృద్ధి కాలేదని పెద్దమనుషులు బెడ్‌రూంలకే పరిమితం అయ్యేవారని తెలిపారు. పట్లూర్ గ్రామంతో పాటు తాండను సైతం అభివృద్ధి చేసినట్లు వారు తెలిపారు. జడ్పీటీసి,మదూకర్,ఎంపిపి భర్త లలితరమేశ్,వైస్ ఎంపిపి,మోహన్‌రెడి, మండలపార్టీ అధ్యోలు శ్రీకాంత్‌రెడ్డి ప్రభాకర్‌గుప్తా, రవిలు మాట్లాడుతూ... కాంగ్రెస్ వారు చెప్పే కల్లిబొల్లి మాటలు నమ్మకండి వచ్చేది బిఆర్‌యస్ ప్రభూత్వమని హ్యాట్రిక్ సిఎం కేసిఆర్ అని కారు గుర్తుకు ఓటు వేసి భారిమెజార్టీతో గెలిపించాలనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మధూకర్,నాయకులు రాచన్న శ్రీనీవాస్ తదితరులు పాల్గోన్నారు.

## యాదృచ్ఛికీకరణ ఆధారంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల పంపిణీ

**★ మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం**

**మొదటిపేజీ తరువాయి...**

మేడ్చల్, కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకటి కంటే ఎక్కువ ఉన్నందున అదనపు బ్యాలెట్లు కేటాయిస్తున్నట్లు వివరించారు. ఉప్పల్, మల్కాజిగిరి రెండు కంటే ఎక్కువగా ఉన్నందున అదనపు బ్యాలెట్ యూనిట్లు ఫస్ట్ లేవల్ చెక్ అప్ ఈవీఎమ్ గోడౌన్లో జరుగుతోందన్నారు.

అనంతరం వాటిని ఆయా నియోజక వర్గాలకు పంపడం జరుగుతుందన్నారు.

అనంతరం జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు వారు తమ నియోజకవర్గాలకు సంబంధించి కొన్ని అంశాలను సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ స్పందిస్తూ, వెంటనే అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాలలో 1500 కంటే అధికంగా ఓటర్లు ఉంటే అదే స్థలంలో ఆక్సిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఉండే ఫిర్యాదుల పరిష్కారానికి సి విజల్ యాప్‌ను విస్తృతంగా వినియోగించు కోవాలన్నారు. ఇందుకు సువిధ యాప్ - 1950ని వినియోగించుకోవాల న్నారు.

# బీఆర్ఎస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు

**టీపీసీసీ అధ్యక్షుడు, కొడంగల్ కాంగ్రెస్ అభ్యర్థి ఏ.రేవంత్‌రెడ్డి**

**మొదటిపేజీ తరువాయి...**


ప్రజలకు అభివాదం చేస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు ఏ.రేవంత్‌రెడ్డి

కృష్ణా జలాలను తీసుకొచి ఈ ప్రాంత ప్రజల కాళ్లు కడుగుతామన్న కేసీఆర్, కేటీఆర్ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక విస్మరించారని మండిపడ్డారు. బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మదన్‌పల్లి నుంచి తండాలకు రోడ్లు వేయించింది తానేనని, పదేళ్లలో ఈ ప్రాంతానికి కేసీఆర్ చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. ఓటుకు పదివేలు ఇచ్చి బీఆర్ఎస్ గెలవాలనుకుంటోందని, మనీ, మద్యంతో ఎన్నికల్లో గెలవాలనుకుంటున్నారని ఆరోపించారు. బంగారు తెలంగాణ సంగతేమో కానీ భార్య మెడలో బంగారం అమ్మే పరిస్థితి తెలంగాణలో దాపరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటిలను అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెల మొదటి తారీఖు రూ.2500, రూ.500కే వంట గ్యాస్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, ప్రతీ ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు, కౌలు రైతులకు ప్రతీ ఏటా ఎకరాకు రూ.15వేలు, రైతు కూలీలకు రూ.12వేలు, ఇల్లు కట్టుకునే ప్రతీ పేదవాడికి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, చేయూత పథకం ద్వారా నెలకు రూ.4వేలు పింఛన్, ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. దుద్యాల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుద్యాల అభివృద్ధి తన హాయంలోనే జరిగిందని, 2018లో దుద్యాలను మండల కేంద్రంగా చేస్తామని ఆనాడే తాను మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఇవాళ దుద్యాల మండల కేంద్రంగా ఏర్పడిందని, కానీ మండల కేంద్రంలో ఉండాల్సిన పోలీస్‌స్టేషన్, జూనియర్ కళాశాల, ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడ లేవన్నారు. కేవలం పేరుకు మాత్రమే మండల కేంద్రంగా చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దుద్యాల అభివృద్ధి జరుగుతుందని, పదేళ్లుగా ఈ ప్రాంతానికి ఏమి చేయలేని బీఆర్ఎస్ ఇప్పుడు మిమ్మల్ని ఓట్లు అడగడానికి వస్తున్నారని, అందుకే కారు గుర్తును బొందపెట్టాలి, ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. పేదింటి ఆడ బిడ్డ పెళ్లికి రూ.1లక్షతో పాటు తులం బంగార అందిస్తామని, కేసీఆర్ ఉంటే పింఛన్ రూ.2వేలే, కేసీఆర్‌ను బొందపెడితే పెన్షన్‌ను రూ.4వేల వరకు పెంచుతామన్నారు. కేసీఆర్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారు, కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. కొత్తపల్లి మండల కేంద్రంలో జరిగిన కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొడంగల్‌ను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ మోసం చేసిందని, నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలను పడావు పెట్టి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు ఈ ప్రాంతానికి డిగ్రీ కళాశాల తీసుకురాలే, పేదలకు ఇండ్లు ఇవ్వలే, కానీ కేసీఆర్ 150 గదులతో పెద్ద గడీని కట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. అందుకే ఈ సారి ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఇందిరమ్మ రాజ్యం కోసం చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి.రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బొంరాస్‌పేట్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జయక్రిష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, ఎంపీటీసీ నర్సిములునాయుడు, సర్పంచ్ జయమ్మ, సంతోష్‌కుమార్, సీనియర్ నాయకులు రాజేశ్‌రెడ్డి, వీరేశం, మల్లికార్జున్, ఉమాపతి, మల్లేశ్, మాజీ వైస్ ఎంపీపీ దేశ్యానాయక్, దశరథ్‌యాదవ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రచారంలో జోరు...ఇంటింటి ప్రచారం

**★ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జె.నాగప్ప**


గౌతపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్17)ః బిఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జె. నాగప్ప పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తాండూరు మండల పరిధిలోని గౌతపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు పరుస్తుందని ప్రజలకు వివరించారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద మేనిఫెస్టోను తయారు చేసిందన్నారు.ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నింటినీ నెరవేరుస్తామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోని బిఆర్ఎస్ కాపీ కొట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన హామీలను నెరవేర్చడం సాధ్యం కాదని చెప్తున్న బిఆర్ఎస్ పార్టీ వారు తయారు చేసిన మేనిఫెస్టో ఏ విధంగా సాధ్యమవుతుందో చెప్పాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద పార్టీ అని, ఏళ్ల తరబడిగా దేశాన్ని, పలు రాష్ట్రాలను పాలించిన పార్టీ అని, అన్ని విధాలుగా ఆలోచించి మేనిఫెస్టోను తయారు చేసిందన్నారు.బిఆర్ఎస్ పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. తాండూరులో సైతం ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఈసారి అభివృద్ధికి మారుపేరైన కాంగ్రెస్ పార్టీకే ఓటేస్తామని ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. తాండూర్‌లో గెలిచిన వెంటనే నియోజకవర్గంలోని సమస్యలన్నింటినీ దశలవారీగా తీరుస్తామని అన్నారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ నేతల అనుచరులకు కట్టబెట్టారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఈసారి తప్పకుండా కాంగ్రెస్ ని అధిక మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలంతా హస్తం గుర్తుకే ఓటేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామచందర్ రెడ్డి, రాసనం వెంకటరెడ్డి వెంకటేష్ ప్రసాద్ రాములు, కొంపల్లి మల్లేశం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేతి గుర్తుకు ఓటు వేసి మా నాన్నను గెలిపించండి

**★ వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్తె అనన్య చేతన్**


మాట్లాడుతున్న అనన్య.

మర్పల్లి,మేజర్‌న్యూస్(నవంబర్17)ః చేతి గుర్తుకు ఓటు వేసి మా నాన్న కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్‌ను గెలిపించాలని ప్రసాద్ కుమార్ కుమార్తె అనన్య చేతన్ తెలిపారు.శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని పిల్లిగుండ్ల,గుండ్ల మర్పల్లి గ్రామల్లో పర్యటించి ప్రతి ఇంటికి వెల్లి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....మీ నాయకుడే ముందని ఆ తర్వాతనే మానాన్న అని ఓడిపోయి 10ఏండ్లు గోస పడ్డాం ఇప్పుడు భారి మెజార్టి ఇచ్చి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పాలన లోనే సంక్షేమ పతకాలు,ఓవైపు అభివృద్ది మరో వైపు సాగిందని మళ్ళి కాంగ్రెస్ పార్టీని చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె తెలిపారు.బిఆర్‌యస్ వారు ఎప్పుడు అబద్దాలు చెప్తుతూ ప్రజలను మోసం చేస్తున్నారని వారి మాటలు ప్రజలు నమ్మెస్తితిలో లేరని ఎవ్వరు కూడా నమ్మరని కాంగ్రెస్ గెలుస్తే ఎన్నో కొత్త పథకాలతో అభివృద్ది సాదిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవిందర్,బ్లాక్-2 అధ్యక్షులు క్రిష్ణారెడ్డి,జిల్లా నాయకులు సంజీవరెడ్డి తదితరులు ప్రజలు పాల్గోన్నారు.

# నాపై ఉన్న కేసులు ప్రజల కోసం కోట్లాడినవే

## -భూదందాలు, అక్రమాలు చేయలేదు -ప్రజల కోసం పనిచేయడమే నా లక్ష్యం

## -ఆశీర్వాదించి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీంభరత్







చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17)ః నాపై ఉన్న కేసులు ప్రజల కోసం కోట్లాడిన కేసులని, భూదందాలు, అక్రమాలు చేయాలేదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని పల్గుట్ట, కందవాడ, నారాయణదాస్‌గూడ, ఎర్రోనికోటాల, మల్లారెడ్డిగూడ, అల్లవాడ, ఇక్కారెడ్డిగూడ, చన్‌వెల్లి, కేసారం, గొల్లగూడ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి బొట్టు పెట్టి ఆశ్వీరాదించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజల కోసం కోట్లాడితే తనపై అక్రమ కేసులు పెట్టారని, నక్సలైట్ ఉద్యమంలో పనిచేసినప్పుడు అనవసరంగా కొన్ని కేసులు తనపై మోపారని తెలిపారు. ప్రజల కోసం కోట్లాడే నాయకులపై కేసులు ఉంటాయన్నారు. అమరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే పదవుల మాత్రం కేసీఆర్ కుటుంబం అనుభావిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్, చేవెళ్ల నియోజకవర్గంలో కాలె యాదయ్య కుటుంబ పాలన సాగిస్తున్నారని చెప్పారు. మొయినాబాద్‌లో కొడుకుకు జడ్పీటీసీ ఇచ్చి దళితులను మోసం చేశారని, నవాబుపేట్ మండలంలో భార్యకు జడ్పీటీసీ, కోడలుకు ఎంపీపీ పదవులు కట్టబెట్టి దళితులను రాజకీయంగా విమర్శించారని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో మిగిత పదవులకు ఎస్సీ నాయకులు లేరా అంటూ వాపోయారు. నియోజకవర్గంలో కాలె యాదయ్య కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఒక్కో పార్టీ నుంచి ఒక్కోసారి టికెట్ తెచ్చుకుని ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నాడన్నారు.బీజేపీకి ఓటు వేస్తే ఎలాంటి ఉపయోగం లేదని, ఐదేళ్లు జడ్పీచైర్మెన్‌గా, ఐదేళ్లు ఎమ్మెల్యేగా చేశారని తెలిపారు. కాలె యాదయ్య పదేళ్ల పాలనలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది ఏమిలేదని, పదేళ్లు యాదయ్యకు అవకాశం ఇచ్చారని, ఒకసారి తనకు కూడా అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పారు. దివంగత వైఎస్సార్ గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా పేదలకు ఎన్నో సంక్షేమాభివృద్ధి పథకాలు అందించారని గుర్తు చేశారు. సోనియాగాంధీ నాపై నమ్మకంతో చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు తీసుకువచ్చిందని, మీ బిడ్డగా మీరు ఆశీర్వాదించి అసెంబ్లీకి పంపిస్తే రుణపడి ఉంటానని తెలిపారు. సోనియాగాంధీ ప్రకటించిన 6గ్యారంటిలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకంతో మహిళలకు రూ.2500లతో పాటు గ్యాస్ సిలిండర్ రూ.500లకే ఇస్తుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించనుందన్నారు. రైతుభరోసా కింద ప్రతియేటా కౌలు రైతులకు, రైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలతో పాటు వరి పంటకు రూ.500బోనస్ ఇవ్వనుందన్నారు. గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనుందన్నారు. ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు లేని పేదలకు రూ.5లక్షలు, ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం, యువవికాస్ ద్వారా విద్యార్థులకు రూ.5లక్షలతో పాటు విద్యభరోసా కార్డుతో పాటు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు చేయనుందని చెప్పారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కమిటీ చైర్మెన్ చింపుల సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు సోలిపురం బల్వంత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పడాల రాములు, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాలాల మహేశ్వర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, ముడిమ్యాల సహకారం సంఘం వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్,సర్పంచులు అరుందతిసాయిరెడ్డి, రమేష్‌గౌడ్, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, డి.గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, డైరెక్టర్లు పైండ్ల మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీను, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్లారెడ్డి, శ్రీనివాస్, డైరెక్టర్ పాటి దామోదర్, నాయకులు బోజిరెడ్డి, వాజిద్, మాధవ్‌రెడ్డి, కుమార్,సునీల్, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, వెంకటయ్య, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌తోనే మహిళల సంక్షేమం

### - కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ సతీమణి అనురాధ



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 17): కాంగ్రెస్‌తోనే మహిళల సంక్షేమం సాధ్యమవుతుందని, అందుకు తగ్గట్టే కాంగ్రెస్‌పార్టీ తమ మెనిఫెస్టో విడుదల చేసిందని కాంగ్రెస్‌పార్టీ షాద్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ సతీమణి అనురాధ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 23, 24వ వార్డుల్లో నిర్వహించిన ప్రచారంలో ఆమె పాల్గొని కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కుటుంబ పోషణకోసం ప్రతి నెల రూ.2500, ప్రతి ఇంటికి రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా కింద ఎకరాకు రూ.15వేలు, కౌలు రైతుకు రూ.15వేలు, రైతు కూలీకి రూ.12వేలు, ఆసరా పింఛన్ రూ.4వేలు, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.10లక్షల ఆరోగ్య బీమా, ఇంటి నిర్మాణంకోసం రూ.5లక్షలు, విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా వంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కేసీఆర్ పాలనలో పాతికేళ్ల వెనక్కి వెళ్లిన రాష్ట్రం బాగుపడాలంటే కాంగ్రెస్ రావాలన్నారు. ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి వీర్లపల్లి శంకర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్ శ్రావణి, మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, మాజీ కౌన్సిలర్ భీమమ్మపెంటయ్య, నాయకులు ఖాదర్‌గోరి, వీరేశం, ఆర్ఎన్.రాజు, మన్నె రవి, నీరటి వాసు, సతీష్, అనిల్, జగదీశ్, జహంగీర్, మార్గం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిని ఆశీర్వదించండి

### -కాంగ్రెస్. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల మాటలు నమ్మొద్దు -కెసిఆర్ కుటుంబ పాలనని సాగనంపుదాం -కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించండి :నోముల దయానంద గౌడ్



అబ్దుల్లాపూర్మెట్ ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ ( నవంబర్ 17) ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద గౌడ్ ను ఆశీర్వదించండి. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలంలో ముక్కునూరు .దండు మైలారం. రాయపోల్. నెర్రపల్లి. పోల్కంపల్లి. నగన్ పల్లి. జో జోన్ బాయ్ మన్నెగూడ. ఏండ్లగూడ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు అనంతరం ఆయన పలు సభలలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను ఉద్యోగస్తులను వ్యాపారస్తులను మోసం చేసిన చరిత్ర అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి కెసిఆర్ కుటుంబంలో నలుగురికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. మన పిల్లలకు ఏ ఒక్కరికి ఉద్యోగం రాలేదని అన్నారు. అందుకే కెసిఆర్ పరిపాలన పోవాలంటే బిజెపి అభ్యర్థి కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లలో అవినీతి అక్రమాలు తప్ప ఏం చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రతి పేదోడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. నిత్యం ప్రజల కోసం పనిచేసే బిజెపి పార్టీకి నియోజకవర్గ ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి న్యాయం జరగలేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామన్నారు. ప్రతి నిరుద్యోగి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలందరికీ బిజెపి పార్టీని భరోసా పార్టీ అని ప్రత్యక్ష పార్టీలకు సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నేతలు. నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తో సంక్షేమం గ్యారెంటీ..!

## - అధికారంలోకి వచ్చాక పథకాల అమలు -బీఆర్ఎస్ సర్కారులో అవినీతి పాలన

## -దోచుకునోళ్లు ఓట్లు అడిగేందుకు సిగ్గుండాలి -కాంగ్రెస్ ప్రచారానికి బ్రహ్మరథం





తుర్కయంజల్,మేజర్ న్యూస్(నవంబర్ 17):కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమాన్ని6 గ్యారెంటీలతో అమలు చేస్తామని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగా రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్ రెడ్డి రంగా రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ మామ, మున్సిపల్ చైర్ పర్సన్ హార్దిక, నాయకులతో కలసి శుక్రవారం అది బట్ల మున్సిపాలిటీ పరిధిలో ని రాందాస్ పల్లి,మలిశెట్టిగూడ ,చింతపల్లిగూడ,ఆదిబట్ల ,బొంగ్లూర్ ఎంపీ పటేల్ గూడ,మంగల్ పల్లిసాహెబ్ గూడ,కొంగరకలాన్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముమ్మరంగా కొనసాగింది. ప్రజలు భారీ ర్యాలీతో స్వాగతం పలకగా మహిళలు హారతులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మల్ రెడ్డి మాట్లాడుతూ పది సంత్సరల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. అడుగడుగునా ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి పబ్బం గడిపిందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే రాజ్యం వస్తుందని, అందుకే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. అధికారంలోకి వస్తే పేదల కోసం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఈ నెల 30న జరిగే పోలింగ్ లో హస్తం కు ఓటేసి గెలిపించాలన్నారు.చింతపల్లి గూడెం గ్రామస్తులు మల్ రెడ్డి రంగారెడ్డి ని గ్రామానికి బస్ స్టాండ్ కావాలని కోరగా స్థలం చుయిస్తే సొంత నిధులతో బస్ స్టాండ్ నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ మామ. ఇబ్రహీంపట్నం జడ్పిటిసి భూపతి గల్ల మైపాల్. ఆది బ ట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌని బాలరాజు గౌడ్. మున్సిపాలిటీ చైర్పర్సన్ ఆర్థిక గౌడ్. టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి మర్రి నిరంజన్ రెడ్డి. కౌన్సిలర్లు యాదగిరి. మర్రి అర్చన రామ్ రెడ్డి. నల్లవోలు పాండురంగారెడ్డి. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. ఉదయపాల్ రెడ్డి. పల్లె గణేష్ గౌడ్. మాజీ సర్పంచ్ భూపతి గల్లా రాజు. తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరిగిలో చెల్లని రూపాయి.. తాండూరులో చెల్లుతదా...

● పరాయి ఒన్ని తెచ్చి తాండూరుపై రాజకీయ కుట్రలు చేస్తున్నారు ● బయటోన్ని నమ్మితే ఆగం అవుతాం ● కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అన్ని పథకాలు కట్ ● తాండూరు ప్రజలే నా బలం, బలగం ● నాపై చూపుతున్న ఆదరాభిమానాలు ఎన్నటికీ మరవను ● కేవలం 2 ఏండ్లల్లో 1670 కోట్లతో తాండూరును అభివృద్ధి చేస్తున్నా ● తాండూరు ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి ● పెద్దేముల్ మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రోహిత్ రెడ్డి



ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్17)ఃపరిగిలో చెల్లని రూపాయి తాండూరులో చెల్లుతుందా అని తాండూరు ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు.తాండూరుకు నర్సింగ్ కాలేజ్, ఐటిఐ కళాశాల, పాత తాండూరు రైల్వే బ్రిడ్జి, మండలాల్లో జూనియర్ కాలేజి, ఇండస్ట్రియల్ పార్క్ లాంటి ఎన్నో తాండూరుకు తీసుకవచ్చానని తెలిపారు.ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గురువారం పెద్దేముల్ మండల పరిధిలోని గొట్లపల్లి, దారునివాగు తండా, హన్మాపూర్, గిర్మాపూర్ తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ పథకాలు, మానిఫెస్టో ను ఎమ్మెల్యే గ్రామస్తులకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.

ప్రసంగించారు.రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చే రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం అని,రైతు బంధు,రైతు భీమా వృద్ధాప్య పింఛన్లు, కళ్యాణ లక్ష్మి శాది ముభారఖ్ ఇలాంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రం మనదే నని,మళ్ళీ అధికారం లోకి వొస్తే,వృధ్యప్య పెక్షన్ 5000,గాను,రైతు బంధు ఏకరాకు 15000,సన్న బాయ్యం,వరికి మద్దతు ధర గృహ లక్ష్మి,ఇలాంటి ఎన్నో పథకాలను అమలు చేస్తాము అని,కావున కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొహిర్ శ్రీనివాస్, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు రుక్మా పూర్ రమేష్, వెంకట్ రెడ్డి, నరేష్ రెడ్డి,మన్సాన్ పల్లి రవి నాయక్,శ్రీకాంత్ రెడ్డి ఎంపిటిసి ప్రవీణ్ పటేల్, సర్పంచులు బల్వంత రెడ్డి, చంద్రప్పా, పాషా, చిన్నా రెడ్డి, జనార్ధన్ రెడ్డి తదతరులు ఉన్నారు.



తనకు ఓటు వేసి గెలిపించాలని వృద్దులను అడుగుతున్న రోహిత్ రెడ్డి.

# మల్లారెడ్డికి.. కబ్జాల మీద ఉన్న సోయి పరిపాలన ఉందా

● నాగారం, రాంపల్లికి మంత్రి ఏంచేశాడో ప్రజలందరూ ఆలోచించండి ● నాగారం మున్సిపల్‌లో విజయవంతంగా కాంగ్రెస్ కార్నర్ మిటింగ్ ● అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు బ్రహ్మరథం పడుతున్న పార్టీ నేతలు, అభిమానులు


కీసర,మేజర్‌న్యూస్ః మేడ్చల్ నియోజవర్గంకు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ఉన్న చామకూర మల్లారెడ్డి ప్రతి గ్రామంలో వందల ఎకరాల భూమిలను కబ్జాలు పెట్టాడు తప్ప ఏలాంటి అభివృద్ధి చేయలేదనే విషయం ప్రజలందరూ ఓ అవగాహనకు వస్తున్నారని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. పేదల భూముల కబ్జా మీద ఉన్న సోయి మేడ్చల్ ప్రజల అభివృద్ధి మీద ఎసుమంత కూడా లేకుండా పోయిందని విమర్శించారు. శుక్రవారం నాగారం మున్సిపల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ జరుగగా స్థానికుల నుండి అపూర్వ స్పంధన లభించింది. మధ్యాహ్నం రాంపల్లి అంబేద్కర్ చౌరస్తా నుండి మొదలైన కార్నర్ మిటింగ్ ఆర్ఎల్ నగర్, ఎస్సి కాలని, హనుమాన్ ఆలయం, ఎస్వీ నగర్ , తులసినగర్, రాంపల్లి చౌరస్తా వరకు సాగగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున్న తరలివచ్చారు.

**కబ్జాల మీద ఉన్న సోయి మల్లారెడ్డికి పరిపాలన ఉందా....**

కబ్జాల్లో కొన్ని యేండ్లుగా ఉన్న రికార్డు పరంగా ఇబ్బందులు ఉన్నాయి మా భూములకు న్యాయం చేసి అదుకోండి మంత్రి సారూ అంటు ఆ దళిత బిడ్డలు మంత్రి మల్లారెడ్డి దగ్గరకు పోతే ఆభూమిని అన్యాయంగా కబ్జాచేసి బినామీలతో పాట్లు చేసేందుకు ప్రణాళిక చేసిన ఘనుడు మంత్రి మల్లారెడ్డికే దక్కిందని విమర్శించారు.పేదల భూముల మీద ఉన్న సోయి మంత్రి పరిపాలన మీద లేకుండా పోయిందన్నారు. రాంపల్లి చౌరస్తా నుండి యంనంపేట బీడ్డి వరకు రోడ్డు



రాంపల్లి వాసులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి.



రాంపల్లి కాంగ్రెస్‌పార్టీ కార్నర్ మిటింగ్ మాట్లాడుతున్న వజ్రేష్ యాదవ్.

ఇరుకుగా ఉండి నిత్యం ఏన్నో ప్రమాదాలు జరుగుతున్న ఎన్నికల ముందుకు మార్కింగ్ చేసి వదిలేసిండే తప్ప పని మొదలు పెట్టిండాని ప్రశ్నించారు. రాంపల్లి అంబేద్కర్ విగ్రహం నుండి చర్లపల్లి రోడ్డు పరిస్థితి ఎలా ఉందో మీ అందరికి చూస్తేనే అర్థం అవుతుందని జిల్లా మంత్రి స్థానిక ఎమ్మెల్యే అయ్యుండి ఎందుకు చేయలేకపోతున్నాడో ప్రజలందరూ వాస్తవాలను గమనించాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు ఉన్నత విధ్య కోసం డిగ్రీ కళాశాల కాని వైధ్యం కోసం వంద పడకల ఆసుపత్రి కాని ఏర్పాటు చేయలేని మంత్రి ఆ విధ్యా,వైధ్యంను వ్యాపారంగా మార్చుకొని కోట్లు సంపాదిస్తున్నాడని ఆరోపించారు.

మీ బిడ్డనై వస్తున్న ఆశీర్వదించండి...తోటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్ నియోజకవర్గం స్థానిక బిడ్డగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీఅందరి ఆశీర్వాదం కోసం వస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని తోటకూర వజ్రేష్ యాదవ్ కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు నాగారం, రాంపల్లిలో నెలకొన్న సమస్యలను పూర్తిస్థాయిలో నెరవేర్చుతానని తనను విశ్వసించాలని తోటకూర వజ్రేష్ యాదవ్ పేర్కొంటున్నారు.



# అపర భగీరథుడై ఆడబిడ్డలకు నీటి కష్టాలు తీర్చిన బీఆర్ఎస్‌ని మరోసారి గెలిపించుకుందాం

● వికారాబాద్ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతుకు ఆనంద్ సతీమణి డా.సబితా ● ధారూర్ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన డా.సబితా



ప్రచారం నిర్వహిస్తున్న డా.సభిత.

ధారూర్,మేజర్‌న్యూస్(నవంబర్17)ఃఅపరభగీరథుడై ఆడబిడ్డలకు నీటి కష్టాలు తీర్చిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని వికారాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతుకు ఆనంద్ సతీమణీ డా.సబితా కోరారు.శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని అల్లీపూర్, హరిదాస్ పల్లి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ధారూర్ జడ్పీటీసీ కోస్నం సుజాత వేణుగోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పిల్లగుండ్ల బీఆర్ఎస్ నాయకులు

★కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కృషి చేస్తామన్న నాయకులు



కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు.

మర్పల్లి,మేజర్‌న్యూస్(నవంబర్17)ఃమర్పల్లి మండల పరిధిలోని పిల్లగుండ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన 50 మంది నాయకులు శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. సుభాష్ యాదవ్,సనగారి కొండల్ రెడ్డిల ఆధ్వర్యంలో మాజీ మంత్రి,కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గొల్ల విఠల్, ఎర్ర రాజు, గొల్ల రాజు, లక్ష్మీ నారాయణ,లక్ష్మణ్ చారి, మల్లయ్య, అజం అలీ, గౌసోద్దీన్, అక్తర్, బేగరి నర్సింలు, గౌండ్ల ఆంజనేయులుతో పాటు 50 మంది నాయకులు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ ను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వలసలులేని రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ దే...

★మాచ్చ లేని నాయకుడు రోహిత్ రెడ్డిని గెలిపించుకుందాం

★ఇంటింటి ప్రచారంలో ఓగులాపూర్ నాయకులు



ఓగులాపూర్ గ్రామం లో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు.

కోట్ పల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): రాష్ట్రంలో పనులు లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లి కూలీనాలి చేసి జీవనం గడుపుకునే దుర్భర పరిస్థితు ల్లో అధికారంలోకొచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని అందించి వలసలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ కె దక్కిందని కోటపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా శుక్రవారం కోటపల్లి మండలం ఓగులాపూర్ గ్రామంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో తాండూర్ ప్రాంతాన్ని ఎంతోమంది ఏలిన అభివృద్ధి చేయలేదని, కెసిఆర్ హయాంలో తాండూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన పైలట్ రోహిత్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేసి మచ్చలేని నాయకుడిగా ఎదిగరన్నారు. మరోసారి పైలెట్ రోహిత్ రెడ్డికి అవకాశం ఇచ్చి గెలిపిస్తే తాండూరు ప్రాంతాన్ని అధిక నిధులు కేటాయించి మరింత అభివృద్ధి చేస్తామ్మన్నారు. బిఆర్ఎస్ మేనిపెస్టో అమల్లో భాగంగా అర్హులైన మహిళలకు నెలకు 3000 రూపాయలు, రైతుబంధు 16,000 రూపాయలకు పెంచడం తో పాటు గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకు ఇవ్వడం జరుగుతుంది. ఇలా అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

# తెలంగాణ ద్రోహులంతా బీఆర్ఎస్ పార్టీలోనే

-బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

-కుటుంబ పాలనకు చరమగీతం

-బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17) : తెలంగాణ ద్రోహులంతా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని, బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మడికట్టు,తంగడిపల్లి,దుద్గాగు,తల్లారం, కౌకుంట్ల, అంతారం, హస్తేపూర్, నవులాయపల్లి, కుమ్మెర, ముడిమ్యాల, రావులపల్లి, మల్కాపూర్ తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆయా గ్రామాల్లో మహిళలు, నాయకులు,అభిమానులు కె.ఎస్ రత్నంకు మంగళహారతులతో స్వాగతం పలికి భారత్ మాతాకి జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని చెప్పారు. గ్రామాల్లో బీజేపీకి విశేష స్పందన వస్తుందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్, కాలె యాదయ్య కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి జరగలంటే బీజేపీని గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలంగాణ ప్రభుత్వం కాఫీ కొట్టి తామే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. కమలం పువ్వుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు. హస్తేపూర్ గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొని బీజేపీకి ఓటు వేయాలని వేడుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతపాలన సాగిస్తుందని, ఈ ఎన్నికల్లో కుటుంబ పాలనకు బుద్ది చెప్పాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, క్రిష్ణాగౌడ్, నాయకులు సామ కృష్ణారెడ్డి, శర్వలింగం, శ్రీనివాస్, రమణారెడ్డి, ఇంద్రాసేనారెడ్డి,అల్లవాడ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మహేశ్వరంలో బిజెపి,కాంగ్రెస్ తెగిపోయే గాలిపటాలు - జల్ పల్లిలో ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్17):మహేశ్వరంలో బిజెపి,కాంగ్రెస్ ఎగిరే గాలిపటాలు అని, సబితమ్మ వీచే గాలికి తెగిపోవడం ఖాయమని అన్నారు జల్ పల్లి మున్సిపల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్,మున్సిపల్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు దూడల శ్రీనివాస్ గౌడ్. జల్ పల్లి మున్సిపాలిటీలో మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మహేశ్వరంలో బిజెపి,కాంగ్రెస్ పార్టీలు ఎగిరే గాలిపటాలని,సబితమ్మ వీచే గాలికి తెగిపోవడం ఖాయమని అన్నారు.కాంగ్రెస్,బిజెపికి మహేశ్వరంలో స్థానం లేదని.మంత్రి సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరంలో అనేక అభివృద్ధి పనులు చేశారని, రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేసి చూపుతారని అన్నారు. బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మొద్దు అని గుర్తు చేశారు.కారు గుర్తుకు ఓటు వేసి సబితమ్మను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు.

## మన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

బిజెపి,కాంగ్రెస్‌లను నమ్మి ఓటు వేస్తే ప్రజలు మోసపోతారు.. బండారు శంకర్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 17):టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని రాజేంద్రనగర్ డివిజన్ టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారు శంకర్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శివరాంపల్లి బస్తీలో గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ నాయకులు పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ,కారు గుర్తుకు ఓటు వేసి ప్రకాష్ గౌడ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా బండారు శంకర్ మాట్లాడుతూ... తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో కాంగ్రెస్, బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడా లేవన్నారు.సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. రాజేంద్రనగర్ గడ్డ పై టీఆర్ఎస్ జెండాను ఎగరేయడం ఖాయన్నారు. కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు.ఎన్నికల్లో ప్రకాష్ గౌడ్ భారీ మెజారితో గెలుపోందడం ఖాయమన్నారు.నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిసున్న ఆయనను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ప్రజల పక్షాన ఉంటూ ప్రతి క్షణం ప్రజల గురించి ఆలోచిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు.ప్రజల పక్షాన ఉంటూ ప్రతి క్షణం ప్రజల గురించి ఆలోచిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు.రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా రికార్డ్ నెలకొల్పుతారన్నారు.రాజేంద్రనగర నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని, చేసిన అభివృద్ధిమన కళ్ల ముందే కనిపిస్తుందన్నారు.ఓట్ల కోసం బిజెపి,కాంగ్రెస్ నాటకాలాడుతున్నాయని విమర్శించారు.బిజెపి,కాంగ్రెస్‌లను నమ్మి ఓటు వేస్తే ప్రజలు మోసపోతారన్నారు.ఈ కార్యక్రమంలో మాదూరి ప్రభాకర్ రెడ్డి,బద్దం శ్రీధర్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, శీను తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి ఠాగూర్‌కు పార్టీ శ్రేణుల సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ముఖ్య అధికార ప్రతినిధిగా నియమితులైన తెలంగాణ మలిదశ ఉధ్యమనేత, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్‌ను గురువారం రాత్రి మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, బాలాజీసింగ్ అభిమానులు ఘనంగా సత్కరించినట్లు కాంగ్రెస్ నాయకులు మసున విష్ణునేత, కోనాపురం రాజు తెలిపారు. ఈసందర్భంగా ఆదిబట్లలోని బాలాజీసింగ్ నివాసానికి చేరుకొని ఆయనను శాలువాలతో సత్కరించి టిపిసిసిలో కీలక పదవి దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేసినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్‌వింగ్ మాడ్గుల పట్టణ అధ్యక్షులుగా ఉండి మాజీ సర్పంచ్ సూధిని సునితాకొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన గౌని వెంకటేష్‌గౌడ్‌తో పాటు బ్రాహ్మణపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ రాజగోని రమేష్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల మహేష్, మర్రికింది మహేష్ తదితరులు ఉన్నట్లు మసున విష్ణునేత, కోనాపురం రాజు తెలిపారు.

## బీజేపీ పార్టీకి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : నాయకురాలు పద్మజ



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవం బర్ 17) : రాజేంద్రనగర్ నియోజ కవర్గంలో భారతీయ జనతా పార్టీకి ప్రజలు ఓటు వేసి గెలిపించాలని బీజేపీ నాయ కురాలు పద్మజ అన్నారు. శుక్ర వారం రాజేంద్రనగర్ నియోజ కవర్గం పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మై హోం అవతార్ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీకి అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నన్ను గెలిపించండి ప్రతి సమస్యని పరిష్కరిస్తా



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 17)ః కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే సమస్యలన్ని పరిష్కరిస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. గురువారం మండల పరిదిలోని రామంజపూర్, బోటిగూడ, కవేలిగూడ, మల్కారం, కాచారం, నానాజీపూర్, రాయన్నగూడ, సుల్తాన్‌పల్లి, కేబిదొడ్డి, కవ్వగూడ, నర్కూడ గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ చెయి గుర్తుకు ఓటు వేయాలని కొరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుని మార్చే 6 గ్యారెంటీలు అధికారంలోకి రాగానే అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు, రాజీవ్ గృహకల్ప ఇండ్లను నిర్మించి పేదలకు ఇచ్చిందన్నారు. మాయా మాటలు చెప్పి రెండుసార్లు అధికారం కైవసం చేసుకున్న కెసిఆర్ ఈ పదేళ్లలో ఇక్కరికి కూడా ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని అన్నారు. కానీ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలకు భూములు అమ్ముకుంటున్నారని అన్నారు. పేదల పక్షాన పేదల భవిష్యత్తు కోసం ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపడం కోసం కాంగ్రెస్ కృషి చేస్తుందని అన్నారు. తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ మీద విశ్వాసంతో ఈనెల 30 తారీఖున జరుగబోయే ఓటింగ్‌లో కాంగ్రెస్‌ను గెలిపించి బిఆర్ఎస్‌కి బుద్ధి చెప్పాలని కొరారు. ఎంపిటీసి చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, సుల్తాన్‌పల్లి, కవ్వగూడ ఎంపిటీసి యాటకారి సంగీత సిద్దేశ్వర్ మాట్లాడుతూ సుల్తాన్‌పల్లి భూ కుంభకోణంలో అధికార పార్టీ నాయకులు ఉన్నారని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదలకు న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేకర్ యాదవ్; చెక్కుల ఎల్లయ్య, మహేందర్, చంద్రశేఖర్ తదితర నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

★ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కొంగర విష్ణువర్దన్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 17) : మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన పలువురు సర్పంచ్ కొంగర విష్ణువర్దన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణాన్ని తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, రైతులకు ఉచిత విద్యుత్తు కాంగ్రెస్ పుణ్యమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో బీజేపీ జెండా ఎగరవేస్తాం కొండ ప్రవీణ్ గౌడ్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17) : రాజేంద్రనగర్‌లో బీజేపీ జండాను ఎగురవేస్తామని శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ కొండా ప్రవీణ్ గౌడ్ అన్నారు. 30న జరుగబోయె జరుగబోయె అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ గడ్డపై బీజేపీ జండా ఎగురవేస్తామని ఊట్‌పల్లిలో జరిగిన గడపగడప బీజేపీ ప్రచారంలో కౌన్సిలర్ కొండా ప్రవీణ్ గౌడ్ అన్నారు. గతదిహేళ్లుగా పార్టీలు మారుతున్నాయిగాని పనులు జరుగడంలేదన్నారు. పుపుడున్నమ్మేల్యేపై ప్రజలు తీవ్రమైన వ్యతిరేకతతో వున్నారు. అది ఎన్నికలో స్పష్టంగా కనిపిస్తున్నారు. ముఖ్యమంత్రి రెండు పర్యాయాలు 111జీఓపై ప్రకటన సేసి 84 గ్రానమాల ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో 69జీఓ తెచ్చి ఎందుకు పనికి రాకుండ పోయిందన్నారు. ప్రజలు ఈసారి బీఆర్ఎస్‌ని బొంద పెట్టబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్, విజయ భాస్కర్, సాయిరాం, జీవన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, అరుణ్, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

- రాష్ట్రం ఏర్పడినా ప్రజల బతుకులు బాగుపడలేదు
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతాం
- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి వెల్లడి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్17):కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే గ్రామాల అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ ఆధ్వర్యంలో కందనెల్లి, ఖానాపూర్, రుక్మాపూర్, రేగోండి, నెల్లిగడ్డ తాండ, కొండాపూర్, మదనంతాపూర్, ఎర్రగడ్డ తాండ, మాన్ సాన్ పల్లి, మారేపల్లి తాండ, దుర్గాపూర్, చైతన్య నగర్, మరేపల్లి జనగాం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తాండూర్ నియోజకవర్గం అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు ఇవ్వడం మోసం చేయడం, తప్ప అభివృద్ధి చేసింది ఏమి లేదని, హస్తంతోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని కొనియాడారు. తాండూరు లో ప్రస్తుతం రాజకీయం నీచంగా తయారైందని, ఉవత మత్తు పదార్థాలకు బానిస అయింది అని,భు కబ్జాలతో వ్యాపారస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆరోపించారు. ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, బంగారు తెలంగాణ కూడా కాంగ్రెస్ తోనే సాధ్యమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా ప్రజల జీవితాల్లో ఏలాంటి అభివృద్ధి కనబడడం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, 6 గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరతామని స్పష్టం చేశారు.పదేండ్ల బిఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ఎన్నికల తనను భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ రియాజ్, జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మహిళా అధ్యక్షురాలు శోభారాణి, తాండూర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి,తాండూర్ ఏ బ్లాక్ అధ్యక్షులు లోంక నర్సింలు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పైలట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కోటబాస్‌పల్లి గ్రామ యువకులు



బీఆర్ఎస్‌లో చేరుతున్న కోటబాస్‌పల్లి యువకులు.

తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్17):బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున, బిఆర్ఎస్ పార్టీలో కలుస్తున్నారని తాండూర్ స్థానిక శాసనసభ్యులు,బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బోయ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో తాండూరు మండలం కోట బాస్ పల్లి గ్రామానికి చెందిన 100 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా వారికి రోహిత్ రెడ్డి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి అవుతున్నారని తెలిపారు.మన కెసిఆర్ రాబోయే ఐదేళ్లలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ రాష్ట్రంగా అవతరిస్తుందని గుర్తు చేశారు.యువతకు పెద్దపీట వేస్తూ గ్రామాలలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మొగులప్ప, గ్రామ సర్పంచ్ నాగార్జున, గ్రామ పెద్దలు వీరేందర్ రెడ్డి పటేల్, సురేందర్ రెడ్డి,గురంపల్లి మొగుళప్ప,బస్వరాజ్, జి.సురేశ్, ఎండి.బాబు, ఎం.సైదు,వి.కుమార్, బద్రి, నరేందర్, అతిక్, శేఖర్,ఎండి.మౌలాన్, 5వ వార్డు నెంబర్ సావిత్రి, లక్ష్మి, దాసరి సాయప్ప, దాసరి శ్రీను, మాల గోపాల్, పెంటమ్మ, లంబాడి పద్మమా, పెడుముల రాజు, ఫైజుదిన్, కనప్ప, సాయిలు, పాల్గొన్నారు యువకులు, పాల్గొన్నారు.

## రుక్మాపూర్‌లో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్17):పెద్దేముల్ మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో శ్రీనివాస్ ఆధ్వర్యంలో మనోహర్ రెడ్డి సమక్షంలో భారీ చేరికలు జరిగాయి.ఇన్నిరోజులు బిఆర్ఎస్ పార్టీలో ఉండి మోసపోయామని కావున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.కాంగ్రెస్‌లో చేరిన వారిలో రుఖ్మప్ప,(మాజీ సర్పంచ్), శ్రీకాంత్,కృష్ణ,ప్రభాకర్,శివప్ప, మొగులప్ప, రమేష్,వెంకటయ్య,ఎస్ వెంకటయ్య,శేకర్,సాయప్ప వార్డు సభ్యులు, ఈశ్వరమ్మ,పద్మమ్మ,మానెమ్మా,అంజీలమ్మ,సాయిలు,ఆనంద్, తదితరులున్నారు.

## ఆనంద్‌ను గెలిపించే బాధ్యత మీది... అభివృద్ది చేయించే బాధ్యత నాది

- చేవెళ్ల ఎంపి డా.గడ్డం రంజిత్ రెడ్డి వెల్లడి
- ఎంపి రంజిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మదన్‌పల్లి బీజేపీ నాయకులు

వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్17):వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ,ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌ను గెలిపించే బాధ్యత మీదని వికారాబాద్ ని మరింత అభివృద్ధి చేసే బాధ్యత మాదని వికారాబాద్ ఎలక్షన్ ఇంచార్జి,చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి తెలిపారు.శుక్రవారం వికారాబాద్ మండలం మదన్‌పల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ కొండి రాములు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా వారికి ఎంపి రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కె.వెంకటరెడ్డి,బి. నరేందర్ రెడ్డి,బి.రవీందర్ రెడ్డి, ఈ.రాములు,జె.అశోక్, ఎండి.ఇబ్రహీం, ఎండి.ఖాజా,



బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు

పి.రామచంద్ర,కె.మధు,ఈ. అశోక్,తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం...

★ వికారాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్



మహిళలతో మాట్లాడుతున్న ప్రసాద్ కుమార్.

ధారూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 14):కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గ్రామాలలో ప్రచారం జోరుగా నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ధారూర్ మండల పరిధిలోని కేరెల్లి,కొండాపూర్ కుర్దు, ఎబ్బనూర్,చింతకుంట, హరిదాస్‌పల్లి, రుద్రారం,నాగసముందర్, గ్రామాలలో జోరుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్ ను 500 కే అందిస్తామని తెలిపారు.కెసిఆర్ గత ఎన్నికలు కల్లబొల్లి మాటలు చెప్పి గెలిచి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి అయ్యాడు కానీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మాత్రం ఈ గ్రామంలో కూడా ఇవ్వలేదని అన్నారు. చదువుకున్న వారికి ఉద్యోగాలు కల్పిస్తామని ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి మాట తప్పడని ఇప్పుడైనా బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి,రైతు భరోసా, గృహ జ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు, చేయూత,యువ వికాసం పథకాలపై మొదటి సంతకం చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్క గ్రామానికి 300 ఇండ్లు ఇస్తే,ఇప్పటి వరకు కేసీఆర్ గ్రామానికి ఒక ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి చేతి గుర్తుకు ఓటు వేసి మళ్లీ ఇందిరమ్మ పాలనను తీసుకు రావాలని ప్రజల ను కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘువీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్,వికారాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి మాన్సింగ్, ఎంపీటీసీ బసప్ప,రవి,శీను, ధారూర్ మాజీ ఉప సర్పంచ్ యూనుస్, బాబా ఖాన్,మన్ సింగ్,రాంపూర్ సర్పంచ్ పాండు నాయక్,బోడ అనిల్ కుమార్, బీసీ సీనియర్ నాయకులు బుజ్జయ్య గౌడ్,కిరణ్ కుమార్ రెడ్డి, లింగంపల్లి అశోక్ ముదిరాజ్ వివిధ వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రసాద్ కుమార్.



ఎడ్ల బండిపై ప్రసాదన్న.

## వీర్లపల్లి శంకర్‌ను గెలిపిస్తే ప్రగతికి భరోసా

### – మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 17) : కాంగ్రెస్‌పార్టీ తరపున షాద్‌నగర్ అసెంబ్లీ బరిలో నిలిచిన వీర్లపల్లి శంకర్‌ను గెలిపిస్తే ప్రగతికి తాను భరోసా ఇస్తానని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. చటాన్‌పల్లి 3వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వీర్లపల్లి శంకర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లుగా ప్రజలను మోసం చేస్తునే ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సమస్యల పరిష్కారం జరుగుతుందన్నారు. తన హయంలో జరిగిన ప్రగతి మాత్రమే కనిపిస్తుందని, కొత్తగా బీఆర్ఎస్ మున్సిపాలిటీకి చేసిందేమీలేదన్నారు. నిరుద్యోగ సమస్య తాంధవం చేస్తుందని, స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, నియోజకవర్గంలో 100మందికి మాత్రమే దళితబంధు ఇచ్చి వేల కుటుంబాలను మభ్య పెడుతూ ఓట్లు దండుకునే కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. దళితులను మోసం చేసిన బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలని, ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి వీర్లపల్లి శంకర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కల్వకుర్తిలో కసిరెడ్డి గెలుపే లక్ష్యంగా

## కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**– మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి**



కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న అప్పారెడ్డిపల్లికి చెందిన పల్లేటి రాములు, నాయకులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అయిన కల్వకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపును కాంక్షించి నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేస్తున్నారని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డిలు తెలిపారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వందలాదిగా కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేర డం జరిగిందని వారు తెలిపారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డిలు శుక్రవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గురువారం మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి, టిపిసిసి చీఫ్ అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్ , కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లేటి రాములుతో పాటు మరికొందరు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వివరించారు. అదే విధంగా నర్సంపల్లి సర్పంచ్ హన్మానాయక్, వివిధ పార్టీల నాయకులు కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డిలు వివరించారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్‌ను ఆధరించడంతో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.

# ఓటరు స్లిప్పులు పంపిణీపూర్తి చేయాలి

- ఎన్నికలకు అధికారులంతా సిద్ధంగా ఉండాలి
- పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు తప్పనిసరి
- ఆర్వోలు – ఏఆర్వోల తో ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతం



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ గౌతం, అధికారులు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 17)ః రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల అధికారులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, ఎప్పటికప్పుడు అప్పగించిన విధులు నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియతో కలిసి రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు) లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు స్లిప్పుల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు, వెబ్ కాస్టింగ్ సమీక్షించారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... ముందుగా ఇంటింటికీ వెళ్ళి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలన్నారు. ఓటరు స్లిప్పుల ముద్రణ వేసి మరీ పంపిణీ చేపట్టాలన్నారు. దీనిపై ఫిర్యాదులు వస్తే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముందస్తుగా తెలియజేయాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీలో వారిని కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు 6,449 మంది ఉన్నారని, వారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకు నేందుకు అధికారులు రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలన్నారు. ఇందులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో శిక్షణ తీసుకున్న ఎన్నికల సిబ్బంది పీవోలు, ఏపీవోలు ఎన్నికల విధులకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే వెంటవెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. స్ట్రాంగ్రూమ్, పోలింగ్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రాల వివరాలు ఎన్నికల సిబ్బందికి తెలిసి ఉండాలన్నారు. అలాగే, పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. దీనికి అవసరమైన సిబ్బంది ఏర్పాట్లను యంత్రాం గం సిద్ధం చేసుకోవాలన్నారు. స్థానికంగా అందుబాటులో ఉండే కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించు కోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అదనపు రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## 21న పరిగికి రాహుల్ గాంధీ రాక

### ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో పాల్గొననున్న రాహుల్ గాంధీ



పరిగి మేజర్ న్యూస్ (నవంబర్ 17)ః ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 21వ తేదీనా పరిగికి కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ రానున్నారు. ప్రచారంలో భాగంగా పరిగి పట్టణంలో రోడ్ షోలో పాల్గొన్నట్లు పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామోహన్ రెడ్డి తెలిపారు.

## సి.ఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు కవాతు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించేందుకు వీలుగా భరోసా కల్పిస్తూ శుక్రవారం కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాలలో సి.ఐ శివప్రసాద్, ఎస్.ఐ హరిశంకర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసులు, సాయుధ పోలీసు బలగాలతో కలిసి కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వంపుగూడ, చల్లంపల్లి, సాలార్‌పూర్, రేఖ్యతాండ, మేడారం, న్యామతాపూర్, రావిచేడ్ గ్రామాలలో పోలీసు కవాతు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటచేసుకోకుండ ప్రజల్లో నమ్మకం కల్పించేందుక వీలుగా కవాతును నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా సి.ఐ శివప్రసాద్ తెలిపారు. ఎక్కడైనా ఓటర్లను బలవంత పెట్టి మధ్యం, డబ్బులు పంపిణీ చేస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## మేడ్చల్ జిల్లా ఎన్ఎస్‌యుఐ కార్యదర్శిగా నానావత్ శివాజీనాయక్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(నవంబర్, 17): మండల ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు నానావత్ శివాజీనాయక్‌ను మేడ్చ ల్ జిల్లా ఎన్ఎస్‌యుఐ కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ నియామక పత్రం జారీ చే యగా, మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్, బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్‌గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.

## ప్రేమ పేరుతో వేధించిన వ్యక్తికి

### 12 నెలల జైలు శిక్ష, 2000 రూపాయల జరిమానా

**★జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి**



నవాబుపేట్,మేజర్‌న్యూస్ (నవంబర్17)ః ప్రేమ పేరుతో వేధించిన వ్యక్తికి మెజిస్ట్రేట్ 12 నెలల జైలు శిక్ష ,2000 రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి తెలిపారు.నవాబుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 సంవత్సరంలో నిందితుడు కుంటి రాజు(30) బాధితురాలిని ప్రేమ పేరుతో వేదిస్తూ, ప్రేమించక పోతే చంపేస్తానని బెదిరించి, చేయి పట్టి గుంజులాడినాడని బాధితురాలు పిర్యాదు ఇవ్వగా నవాబుపేట్ పోలీస్ స్టేషన్ నందు అప్పటి ఎస్ఐ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దర్యాప్తు అనంతరం ఛార్జ్ షీట్ ను మేజిస్ట్రేట్ ముందు కోర్ట్ లో సమర్పించగా, వాదోపవాదనలు విన్న జెఎఫ్‌సీఎం వికారాబాద్ జడ్జి శ్రీకాంత్ నిందితుడు కుంటి రాజు కి 12 నెలల జైలు శిక్ష మరియు 2000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని ఆయన తెలిపారు.ఇట్టి కేసులో పని చేసిన ఎపిపి సమీనా బేగం,అప్పటి ఎస్ఐ కృష్ణ,ప్రస్తుత ఎస్ఐ బ్రీఫింగ్ అధికారి భరత్ భూషణ్ ,సిడిఓ నగేష్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి అభినందించారు.

### వాహన తనిఖీల్లో

## రూ.8,36,348 లక్షలు స్వాదీనం



స్వాదీనం చేసుకున్న నగదును చూపుతున్న సీఐ శ్రీను.

వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్17)ఃవికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద శుక్రవారం వికారాబాద్ టౌన్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఎన్నేపల్లి నుండి ఒక మోటారు సైకిల్ నెంబర్ టీఎస్ 34 ఈ 39 78 గల దానిపై ఒక వ్యక్తి రాగా అతనిని అతని బైక్‌ను చెక్ చేయగా అతని వద్ద గల బ్యాగులో రూపాయలు.8,36,348 నగదును స్వాదీనం చేసుకున్నారు.అట్టి వ్యక్తి పేరు తెలుసుకోగా మాదాసు చిన్న రాములు గ్రామం చైతన్య నగర్ పెద్దేమల్ మండలం అని తెలిపాడు. ఇతనిని విచారించగా తెలిసినదేమనగా ఇతను ఏటీఎంలలో డబ్బులను పెట్టడానికి వెళుతున్నానని చెప్పినాడు కానీ డబ్బులకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు చూపనందున అట్టి డబ్బులను సీజ్ చేసి తదుపరి చర్యల గురించి ఎలక్షన్ అధికారులకు అప్పగించినట్లు సీఐ టంగుటూరి శ్రీను తెలిపారు. అసెంబ్లీ ఎలక్షన్స్ ఉన్నందున ప్రజలు ఎవరూ కూడా 50 వేల రూపాయల కంటే ఎక్కువ నగదును తీసుకెళ్లరాదని సీఐ టి.శ్రీను తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా సమావేశం ఏర్పాటు దృశ్యం.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 17)ః కుల్కచర్ల మండల పరిధిలోని ఎంపీపీఎస్ బొంరెడ్డిపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్నారులు తమకు ఇచ్చిన తరగతి గదులను ఎంతో చక్కగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులుగా 5వ తరగతి పి.అక్షయ, ఎంఈఓగా 5వ తరగతి హెచ్. ఓంకార్ వ్యవహరించారు ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జడ్పిహెచ్ఎస్ బండవెల్కిచర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు పెంటయ్య,పాటశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్, ఎస్ఎంసి చైర్మన్ కృష్ణయ్య,ఉపాధ్యాయులు సూర్య, వెంకటయ్య, అరుణ,విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి

### మద్దతు కోరిన స్వతంత్ర అభ్యర్థి భేరి రామచందర్ యాదవ్



ముఖ్య నాయకులతో సమావేశమైన భేరి రామచందర్ యాదవ్.

పరిగి,మేజర్న్యూస్(నవంబర్17)ః పరిగి నియోజకవర్గస్వతంత్ర అభ్యర్థి భేరీ రామచంద్ర యాదవ్ కార్యకర్తలతో సహా అన్ని మండలాల ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎన్నికల అధికారిని కలిసిట్రైనింగ్ సమావేశంలో పాల్గొన్నారు.గుర్తింపు కార్డులు తీసుకొని సబ్ ఏజెంటును యమించుకుంటానని అధికారులకు తెలిపారు.సాయంకాల సమయంలో పరిగి పెద్దలను కలిసి ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు.ప్రజాబలమే తనకు అండా అని, కార్యకర్తలే గెలుపునకు నాంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదవ్, పాశం బాల్రాజ్ యాదవ్,సాయి, ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు పాశం రాజు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

★ సాధారణ ఎన్నికల పరిశీలకులు సుధాకర్ జైలాక్సో



తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న సుధాకర్ జైలాక్సో.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 17)ః ఈ నెల 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు సక్రమంగా ఉండేలా చూడాలని, ఎన్నికల నిర్వహణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు సుధాకర్ జైలాక్సో అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మురళీధర్ తో మండలంలో ఎన్నికల నిర్వహణ, ఎర్పాట్ల గురించి చర్చించారు. మండలంలో ఎన్నికల ఏర్పాట్లు, తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తల గురించి తహసీల్దారు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ఏర్పాట్లు సక్రమంగా జరుగాలని, పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండేవిధంగా చూడాలని తహసీల్దార్ కు సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికల గురించి వివిధ సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ –డీఆర్డీఏ అడిషనల్ పీడీ నర్సింహులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కుల్కచర్ల మండలం ఎంపీపీ

★ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు రాం మ్మోహన్ రెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీ ఆర్ఎస్ పార్టీ కుల్కచర్ల మండల ఎంపీపీ సత్య హరిచంద్ర



రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్న ఎంపిపి సత్యహరిచంద్ర

పరిగి మేజర్ న్యూస్ (నవంబర్ 17)ః పరిగి నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి కుల్కచర్ల ఎంపిపి సత్య హరిచంద్ర శుక్రవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు రాం మ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కులక చర్ల మండల ఎంపీపీ సత్య హరిచందర్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీలో తనకి తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని , గిరిజన ప్రజలను మోసం చేసిన కేసీఆర్, ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, బిఆర్ఎస్ ప్రభుత్వనికి తగిన గుణపాఠం చెప్తామని, గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ,ఇందిరమ్మ ఇచ్చిన ఇల్లు, భూములు ఇందిరమ్మ చేసిన అభివృద్ధి తప్ప కెసిఆర్ ప్రభుత్వం గిరిజనులకు చేసిందేమి లేదని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గిరిజనులకు సరైన న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డిని భారీ మెజారిటతో గెలిపిస్తామని తెలిపారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు టిఆర్ఆర్ మాట్లాడుతూ.... తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాల ప్రజలు అండం గా ఉండాలని కాంగ్రెస్ పార్టీ వల్లనే అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షల నెరవేరుస్తాయ ని తెలిపారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రతీ ఒక్కరూ కలిసి వచ్చి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన ఎంపీపీకి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమములో పరిగి మాజీ జెడ్పిటిసి సభ్యులు పి.చంద్ర య్య, సీనియర్ నాయకులు రవి నాయక్, న్యాయవాది నరేందర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ ,మండల అధ్యక్షుడు పరశురాం రెడ్డి, నరసింహ, నాయక్, పరిగి మండల వైస్ ఎంపిపి సత్యనారాయణ, న్యాయవాది ఆనంద్ గౌడ్, బాలముకుందం, నరసింహులు, మాధవ్ రెడ్డి, శివరాం నాయక్, రాములు నాయక్, తౌరియా నాయక్ విటల్ నాయక్, యిజాస్ రామకృష్ణారెడ్డి, సర్పంచులు లక్ష్మి ,శేఖర్, గోపాల్ నాయక్, ఎంపీటీసీ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల నేతలపై నిందలు వేస్తే సహించేది లేదు

- ప్రలోభాలకు లొంగే వ్యక్తులం కాదు
- మార్పు కోసమే కాంగ్రెస్‌లోకి..
- మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగువేస్తాం
- కార్పోరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్



బోడుప్పల్ మేజర్ న్యూస్ (నవంబర్ 17)ః రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని మార్పు కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చామని తాము ప్రలోభాలకు గురయ్యే వ్యక్తులం కాదని బోడుప్పల్ 23వ డివిజన్ కార్పోరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ అన్నారు.శుక్రవారం నాడు బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డితో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా రాసాల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ ఏకపక్ష ధోరణిలో నడుస్తుందని వ్యవస్థ ప్రయోజనాల కంటే వ్యక్తి ప్రయోజనాలే ఎక్కువయ్యాయా న్నారు. పాలక వర్గంలో ఏలాంటి అనుభవం లేని వ్యక్తిని మేయర్ చెయ్యడం వలన జరగాల్సిన అభివృద్ధి ఆశించినంతగా జరగలేదని దీనిపై అధికార పార్టీలో ఉన్న కుడా అనేక సార్లు ప్రశ్నించడం జరిగిందని అన్నారు.కార్పొరేషన్ లో లక్షలాది రూపాయల అవినీతి జరిగిందని దానిపై ప్రశ్నిస్తే నీకేందుకు అంటూ తనను సముదాయించేందుకు ప్రయత్నాలు చేశారని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ విధానాలు నచ్చకనే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చామని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అ పార్టీ నేతలు చేసిన అరోణలు చేసిన విధంగా మేము ఎక్కడ ఉన్నా ఎవ్వరి వద్ద నుండి ఒక్క రూపాయి కూడా తీసుకున్నా చరిత్ర తమది కాదాని అసలు ప్రలోభాలకు లొంగే వ్యక్తులం కాదని అన్నారు.గతంలో మేయర్ సీటు ఇప్పించినందుకు,డిప్యూటీ మేయర్ ఇప్పించినందు మీరు డబ్బులు తీసుకున్నారని నేను ఒక్క రూపాయి కూడా అశించలేదని దీనిపై ప్రమాణం చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అంటూ సవాలు చేశారు.బలహీన వర్గాల నేతలపై ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదని మేం వ్యక్తిత్వం ఉన్నవాళ్లమని ఆత్మగౌరవాన్ని అమ్ముకునే స్తితిలో లేమన్నారు. బోడుప్పల్ గ్రామా వాసికి మేడ్చల్ ఎమ్మెల్యేగా పోటి చేసే అవకాశం ఇచ్చిన సోనియా గాంధీ ఋణం తీర్చుకుంటామని మేడ్చల్ గడ్డప కాంగ్రెస్ జెండా ఎగురవేసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి బహుమతి అందిస్తామని అన్నారు.బోడుప్పల్ కార్పొరేషన్ తో పాటు అన్ని ప్రాంతాలలో తిరిగి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కార్పోరేటర్ బింగి జంగయ్య యాదవ్,నాయకులు గుర్రాల వెంకటేష్ యాదవ్,అసర్ల బీరప్ప,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత యాదవ్,గందే విశ్వం,రాపోలు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

- సమయ పాలన పాటించాలి
- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

### సందర్శించిన డి.ఎం.హెచ్.వో డాక్టర్: రఘునాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 17)ః ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,విధుల్లో నిర్లక్ష్యం వహించారదని వైద్య అధికారులను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖా అధికారి డా: రఘు నాథ స్వామి ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఇక్కడఔట్ పేషెంట్, నాన్–కమ్యూనికేబుల్ డిసీజెస్, యాంటెనాటల్ కేర్, ఫార్మసీ, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, ధృవీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్: టి.రఘునాథ్ స్వామి మాట్లాడుతూ... నాన్–కమ్యూనికేబుల్ డిసీజెస్ ప్రత్యేక పర్యవేక్షణ, నిర్ధారణ, నిర్వహణ కోసం అవసరమైన ప్రమాణాలను పాటించాలన్నారు. సాధారణ డెలివరీలను ప్రోత్సహించాలన్నారు. సిజేరియన్ సెక్షన్ డెలివరీలను తగ్గించాలన్నారు. సరియైన రికార్డ్ కీపింగ్, ఆన్‌లైన్ అప్‌డేట్‌లను నిర్ధారిస్తూ, అవుట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్, నాన్–కమ్యూనికేబుల్ డిసీజెస్, యాంటెనాటల్ కేర్ స్క్రీనింగ్‌లను మెరుగుపరచాలనీ సూచించారు. మెడికల్ అధికారులు, సిబ్బంది అందరూ తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని డా: రఘునాథ స్వామి ఆదేశించారు.

# చేవెళ్లలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం



**-90శాతం కేసీఆర్ పాలనపై వ్యతిరేకత**

**- ప్రజలకు నమ్మకం లేని కాంగ్రెస్,బీర్ఎస్ మేనిఫెస్టో**

**-మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17) ః చేవెళ్లలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ, నరేండ్లగూడ, షాబాద్, గోపిగడ్డ, శంకర్‌పల్లి మండలంలోని పర్వేద, ఎల్గొండగూడ గ్రామాల నుంచి వివిధపార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున బీజేపీలో చేరారు. అనంతరం చేవెళ్లలో విలేకర్ల సమావేశంలో మాజీ ఎంపీ మాట్లాడుతూ.... చేవెళ్ల నియోజకవర్గంలో బీజేపీ దూసుకుపోతుందన్నారు. గతంలో చేవెళ్లలో 3వ స్థానంలో ఉన్న బీజేపీ ఇప్పుడు మొదటి స్థానంలో ఉన్నామని చెప్పారు. బీజేపీ ప్రభంజనం సృష్టించబోతుందని తెలిపారు. బూత్‌స్థాయిలో పార్టీ పటిష్టంగా ఉందని, బీజేపీ అభ్యర్థి రత్నంకు బూత్‌స్థాయి ప్రోత్సాహం అందిస్తుందన్నారు. కేసీఆర్ పాలనపై వ్యతిరేకత తీవ్రంగా ఉందని, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగులు, పోలీసులు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రతి గ్రామం నుంచి బీజేపీలోకి పెద్ద ఎత్తున్న వస్తున్నారన్నారు. అందరం కలిసి కె.ఎస్ రత్నంను గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. పాత,కొత్త అని తేడా లేకుండా కార్యకర్తలు సమీష్టిగా అభ్యర్థి కోసం కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థులు డబ్బులు వస్తే డబ్బులు తీసుకుని బీజేపీకి ఓటు వేయాలని సూచించారు. 90శాతం కేసీఆర్‌పై వ్యతిరేకత ఓట్లు ఉన్నాయని, ఈ ఓట్లు బీజేపీకి లాభం చేకూరుతుందన్నారు. చేవెళ్లలో ఎట్టిపరిస్థితిలో బీజేపీని



గెలుపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 7నియోజకవర్గాల్లో మెజార్టీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు. ప్రధాని మోడీ మాట ఇస్తే తప్పక నేరవేరుస్తారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభావం తగ్గిందని, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లా మేనిఫేస్టోపై ప్రజలకు నమ్మకం లేదని, త్వరలో బీజేపీ ప్రజలకు ఉపయోగపడే మేనిపెస్టో అమలు చేయనుందని తెలిపారు.అదేవిధంగా ఈనెల 19న జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా చేవెళ్లకు రానున్నరని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, నాయకులు జంగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి,అనంత్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

# యువతను రాజకీయంగా ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్

**-రాష్ట్రానికి కేసీఆర్ పాలన శ్రీరామరక్షా -టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారీ దశరథ్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17) ః యువతకు రాజకీయంగా ప్రోత్సాహం అందిస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారీ దశరథ్ అన్నారు.శుక్రవారం చేవెళ్లలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... యువతను రాజకీయంగా ప్రోత్సాహిస్తూ అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తున్న పార్టీ బీఆర్ఎస్‌యేనని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో ప్రజలకు ఎలాంటి లాభం లేదన్నారు. బీ ఫాంలు అమ్ముకున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. బల్క సుమాన్, గెల్లు శ్రీనివాస్ లాంటి వ్యక్తులను నాయకులుగా మలచిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కేసీఆర్ పాలన రాష్ట్రానికి శ్రీరామరక్ష అని తెలిపారు. ప్రజలను మోసం చేస్తున్న పార్టీలకు ఓటు అడిగే అర్హత లేదన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో పార్టీలు మారే నాయకుల గురించి, కేసులున్న నాయకుల గురించి ప్రజలు గుర్తించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య హయంలో నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలుపించుకోవాలని సూచించారు. అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో టీఆర్ఎస్వీ కీలక పాత్ర పోషించిందన్నారు. చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరేసేందుకు టీఆర్ఎస్వీ కీలక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బి. నర్సింలు, టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు మహేశ్వర్‌రెడ్డి, శాంత్‌కుమార్, లక్ష్మినర్సింహ్మారెడ్డి, నియోజకవర్గం మాజీ యూత్ అధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి, డైరెక్టర్ వెంకటేష్‌ముదిరాజ్, మాజీ డైరెక్టర్ అబ్దుల్ గని తదితరులు ఉన్నారు.

# కొత్తబ్రాహ్మణపల్లి చర్చిలో ఎమ్మెల్సీ కసిరెడ్డి, కాంగ్రెస్ నేతల ప్రార్ధనలు

**మాజీ ఎంపిపి దుగ్గింపూడి మర్రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనసత్కారం**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి గ్రామంలోని చర్చిని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి, మహబూబ్‌నగర్ శాసనమండలి సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, టిపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, మాడ్గుల జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, ఆర్కపల్లి సర్పంచ్ ఏర్పుల జంగయ్య, బ్రాహ్మణపల్లి సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, మాడ్గుల మాజీ సర్పంచ్ సూధిని సునితాకొండల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ ప్రతాప్‌రెడ్డి, ఫాదర్ అల్లం ఆరోగ్యరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రార్ధనల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మర్రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డిలు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాల అసమర్ధ విధానాలతో విసుగుచెందిన అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్‌ను ఆధరిస్తున్నారని, ఈ దఫా ఎన్నికల్లో ప్రజలందరి ఆధరాభిమానాలతో కల్వకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో పాటు టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం



ఏర్పాటుకావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త బ్రాహ్మణపల్లి సర్పంచ్ జోజమ్మ, మాజీ సర్పంచ్ మంగమ్మ,మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మణికొండలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం..



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 17)ః తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని కౌన్సిలర్ పద్మారావు ఆద్వర్యంలో నెక్నాంపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరందుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్‌ని అత్యధిక మెజార్టితో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీతో తెలంగాణ అత్యంత భారీగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ ప్రసిడెంట్ జితేందర్, వైస్ ప్రసిడెంట్ ధన్‌రాజ్‌సింగ్, హజీ, రవికాంత్, రాజు, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం సుష్మమహేందర్ రెడ్డి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17) : శంషాబాద్‌జున్సిపల్‌రిధిలోని 13వ వార్డులో మున్సిపల్ చైర్పర్సన్ సుష్మమహేందర్‌రెడ్డి బీఆర్ ఎస్ పార్టీకి ఎమ్యేల్యే ప్రకాశ్ గౌడ్‌కి మద్దత్తుగా ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంంగా ఆమె మాట్లాడుతు... అభివద్ధి జరగాలంటే అది కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమౌతుంది ప్రతిపక్షాల మాటలు నమ్మకుండ బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు మీ ఓటేసి ప్రకాశన్నను ఎమ్యేల్యేగా గెలిపించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మిశ్రీకాంత్ యాదవ్, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## హామీలు నెరవేర్చని బీఆర్ ఎస్‌కి ఎందుకు ఓటేయ్యాలి తొకల





శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17) : హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ పార్టీకి ఎందుకు ఓటెయ్యాలని రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం, కవేలిగూడ, రామాంజాపూర్, బోటిగూడ, తాండ, సుల్తాన్‌పల్లి, కవ్వగూడ గ్రామాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతు... హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ పార్టీకి ఎందు ఓటెయ్యాలని ప్రశ్నించారు. మీ అనుర కార్యకర్తలకు ఎస్సీ బందులు ఇచ్చినందుకా..? కార్యకర్తలకు తొత్తులకు పథకాలు లబ్ది చెందినందుకా..? డబుల్ బెడ్‌రూం ఇవ్వనందుకా..? నియామకాలు చేపట్టనందుకా...? బీఆర్ఎస్ గూండాల ఆగడాలు పెరిగినందుకా...? ఎందు ఓటెయ్యలో చెప్పాలన్నారు. స్థాని ఎమ్యేల్యే 15 ఎళ్లుగా శంషాబాద్ ఏం అభివృద్ధి చేశాడని మరోసారి ఓటెయ్యాలో చెప్పాలన్నారు. ప్రజలార మరోసారి బీఆర్ఎస్‌కి ఓటేస్తే శంషాబాద్‌ను అమ్మేస్తానరి ఆయన అన్నారు. ప్రజలార నిజాయితీ ప్రభూత్వం కావాలంటే బీజేపీ ఓటేసి గెలిపించాని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ బీజేపీ అధ్యక్షులు చిటికెల వెంకటయ్య, చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, మాధవరెడ్డి, సర్పంచ్ కోమల నర్సమ్మ, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి కార్నర్ సమావేశానికి

# భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



రేవంత్‌రెడ్డి కార్నర్ సమావేశానికి బయలుదేరి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్, (నవంబరు 17): బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన టీపీసీసీ అధ్యక్షుడు ఏ.రేవంత్‌రెడ్డి కార్నర్ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలి వెళ్లారు. మెట్లకుంట గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్తలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జయక్రిష్ణ, టౌన్ ప్రసిడెంట్ దశరథ్‌యాదవ్, మాజీ ఎంపీటీసీలు నర్సిములు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి హాజీ బాబా ఆధ్వర్యంలో సమావేశానికి హాజరయ్యారు. డప్పులు, వాయిధ్య మేళాలతో మహిళలు సైతం రేవంత్ అన్న వస్తున్నాడంటూ సమావేశానికి భారీగా హాజరయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శశాంక్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మల్లేశ్‌నాయుడు, రాములు, సావుకారి చిన్న సత్తయ్య, దోమ వెంకటయ్య, పి.వెంకటయ్య, వినోద్, అంజిలయ్య, నార్యానాయక్, హనుమంతు నాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన

# బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబరు 17): టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో మెట్లకుంట గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం బొంరాస్‌పేట్ మండలంలో జరిగిన కార్నర్ సమావేశంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరగా వారిని కండువాలతో ఆహ్వానించారు. మెట్లకుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మంగలి అనంతయ్య, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు విష్ణుకుమార్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు హాజీమలాంగ్‌బాబా, మంగలి వెంకటయ్య తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జయక్రిష్ణ; మాజీ ఎంపీటీసీ నర్సిములునాయుడు, టౌన్ ప్రసిడెంట్ దశరథ్‌యాదవ్, శశాంక్‌రెడ్డి, హాజీబాఆ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బి.మల్లేశంనాయుడు, సావుకారి చిన్న సత్తయ్య, కొత్తూర్ రాములు, దోమ వెంకటయ్య, పి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ప్రసాద్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి

## ★ కొర్ర సురేష్ నాయక్



ప్రచారం చేస్తున్న నాయకులు

మోమిన్‌పేట్,మేజర్‌న్యూస్ (నవంబర్ 17)ః ప్రజలు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి చెందారని అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ గెలవడం ఖాయం అని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొర్ర సురేష్ నాయక్ అన్నారు. శుక్రవారంమండల పరిధిలోని కాస్లాబాద్ గ్రామంలోప్రసాద్ కుమార్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. చేతి గుర్తుకు ఓటేసి ప్రసాద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంద్ర బాగయ్య, మాణిక్ రెడ్డి, పాండు, పటేల్, తలారి, ఏసురత్నం, నారాయణ, శంకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథలైన యాటకుమార్ ముగ్గురు పిల్లలకు రూ.లక్ష ఆర్థిక సాయం

## అందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్, 17):
అనాథలైన ఉమ్మడి మండలం మాజీ ఎంపిపి యాట కుమార్ ముగ్గురు పిల్లలకు మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి శుక్రవారం లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు. మండలంలోని కొర్రెములకు చెందిన మాజీ ఎంపిపి యాటకుమార్ గత కొన్ని సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అనారోగ్యంతో భార్య గత సంవత్సరం మరణించింది. దీంతో ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు.
దీనితో స్థానికుల వినతి మేరకు ముగ్గురు పిల్లల పేరు మీద ఒక్కోక్కరి పేరు మీద 25వేలు, కుమార్ తల్లి పేరు మీద 25వేలు మొత్తం లక్ష ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్‌గౌడ్‌తో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సహకారంతో ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, రానున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్



కమిటీ డైరక్టర్ దేశగోని శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు జువ్వ స్వామి, పర్నాటి బాబు, మాజీ సర్పంచ్ బైనగారి నాగరాజు, నాయకులు తరిణే మహేంద్రచారి, కుర్రి ఆనంద్, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పెనలా సాగుతున్న ప్రచారం

## ★ అడుగడుగునా జననీరజనం



వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 17)ః వికారాబాద్ మున్సిపల్లోని వార్డు నెంబర్ 20 రాజీవ్ గృహకల్ప కాలనీలో వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ద. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ గ్యారంటీ కార్డు అనే కార్యక్రమం నిర్వహించారు. వార్డు లోని ప్రతి గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ మురళి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం



దోమ,మేజర్‌న్యూస్ (నవంబర్ 17)ః నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలని అధిరోహించాలని పాఠశాల అధ్యాపకుల బృందం తెలిపారు. బుధవారం వికారాబాద్ జిల్లా,దోమ మండల పరిధిలోని రాకొండలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థిని, విద్యార్థులు బాలల దినోత్సవన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చదువుతో పాటు విద్యార్థులు సంస్కృతి సాంప్రదాబద్ధమైన కళను నేర్చుకోవాలని అన్నారు. బాల బాలికలు చదువుతోపాటు వివిధ రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు రాణించలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో చేరిన వివిధ యువజన సంఘాల సభ్యులు, మహిళలు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్ (నవంబర్, 17): ఘట్‌కేసర్ పట్టణంలో వివిధ యువజన సంఘాల సభ్యులు, మహిళలు మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలు యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ముఖ్యుల్లో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, సర్ధార్ పటేల్ యూత్ సభ్యులు ఉన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు కె.మల్లేష్, కె.రవీందర్, మాజీ వార్డు సభ్యుడు రహీం, నాయకులు ఉల్లి అంజనేయులు యాదవ్, ఎం.ఏ.ఖయ్యుం, సగ్గు అనిత, సార శ్రీనివాస్‌గౌడ్(జనచైతన్య), మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అడ్డుపడే వారిని కాకుండా...

## అభివృద్ధి చేసే కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్‌ను గెలిపించుకుందాం

### ★ మున్సిపల్ చైర్‌పర్సన్‌మంజుల రమేష్



కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరిస్తున్న చైర్‌పర్సన్ మంజుల

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 17)ః వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తేవడం చేతకాని ఎమ్మెల్యే ఆనంద్, కాంగ్రెస్ కౌన్సిలర్ ఉంటే నిధులు కేటాయించవద్దు అంటూ అభివృద్ధికి అడ్డుపడ్డాడు. అలాంటి వ్యక్తికి బుద్ధి చెప్పేలా.. అభివృద్ధి చేసే మన కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు అనంతగిరిపల్లి, 20వ వార్డు చెంచుపల్లి, అనంతగిరిపల్లి తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన 6 గ్యారెంటీ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు దేవి రెడ్యానాయక్, మురళి, చందర్ నాయక్, వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముక్తాహార్ షరీఫ్, నాయకులు హసీబ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు నిరుపేదలకు అండ

- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 17)ః కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో నిరుపేదలకు మేలు జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. మూఢుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ గౌటే నర్సింలు, బిఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు సింగం నర్సింగ్ రావు, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు మాడమైన సత్యనారాయణ, గ్రామ సీనియర్ నాయకుడు మర్యాల వెంకటేశం గుప్తా, గ్రామ యువ నాయకుడు కొమ్ము వేణు గోపాల్ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంసీ పల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, ఎంసీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, లక్ష్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కటికెల వైద్యనాథ్, మరియు మండల సీనియర్ నాయకులు నేమురి విష్ణు గౌడ్, మండల కోశాధికారి వీరేశం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఆరింటికి..నీరాజనం

అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు

హామీల అమలులో ప్రభుత్వం విఫలంజిల్లా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కోరని బాల్ రాజ్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 17):కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని, అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని జిల్లా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కోరని బాల్ రాజ్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ పరిసర బస్తీలలో ఇల్లిల్లు తిరుగుతూ ఓటర్లను పలుకరించారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరిస్తూ...హస్తం గుర్తుకు ఓటేసి కస్తూరి నరేందర్ ముదిరాజును గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా కోరని బాల్ రాజ్ మాట్లాడుతూ...గత హామీల అమల్లో బారాస ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కంటే సొమ్ము చేసుకున్నది ఎక్కువ అని ఆరోపించారు.భారాస అభ్యర్థి ప్రకాష్ గౌడ్ కు ఓటమి భయం పట్టుకుందన్నారు.హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తదితరులు పాల్గొన్నారు.కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు చూస్తుంటే బాధేస్తోందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ప్రజలకు ప్రతీ ఇంటికి ఆరు గ్యారెంటీ పథకాలను అందిస్తామని తెలిపారు.ప్రస్తుత పాలకులు చెప్పినట్లు నగరం ఏ మాత్రం అభివృద్ధి జరగలేదన్నారు. ఈ సారి కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే కావాల్సినంత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కేఎస్ దయానంద్,పార్టీ నాయకులు నర్సింగరావు, నారాయణ,కోరని శ్యామ్, మన్నే నర్సింగరావు,కిరణ్ యాదవ్,ఉమామహేశ్వరి,అంశమ్మ,జాన్సీ,వినోద్ చారి ,పెండ్యాల శ్రీధర్,కోరని నరేందర్ ,కోరని కుమార్ ,నాగమణి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అసలైన అభివృద్ధి

అభివృద్ధి పథకాలే టీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాసరెడ్డికి ఓటు అడిగే హక్కు లేదు :డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మా రెడ్డి





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 17):పేదల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే రాజేంద్రనగర్ లో టీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాష్ గౌడ్ ని గెలిపిస్తాయని రాజేంద్రనగర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మా రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పర్ పల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పథకాలను వివరిస్తూ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి ప్రధాన కార్యదర్శి పలుగు చెరువు మహేష్,సీనియర్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ...టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణలో అసలైన అభివృద్ధి జరిగిందని..ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని తెలిపారు.అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నియోజకవర్గం టీఆర్ఎస్ హయంలోనే అభివృద్ధి చెందుతుందన్నారు.బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాసరెడ్డికి ఓటు అడిగే హక్కు లేదనివిమర్శించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చలసాని విష్ణు మూర్తి, అనుముల జాన్ పాల్,ప్రొఫెసర్ రవీందర్ ,పెండ్యాల సాయి మల్లిక్, మజ్జిగ నరేష్ యాదవ్,ఒమర్, సుమలత,సుజాత గౌడ్,అంజమ్మ,జబీన్ హుస్సేన్, మాధవులు,బండ్ల నరేందర్,మలాకి దేవదాస్,శ్రీవర్ధన్ రెడ్డి,ప్రవీణ్,పట్నం నరేష్,గిరి, రఘు,రాజేష్, భాను ప్రసాద్,వీర్లపల్లి మహేష్,అక్కిరాజు సుబ్బారావు, నవీన్,కమల్ కుమార్,రజిని కాంత్ గౌడ్,ఇద్రీస్ జనార్ధన్,రాఘవేందర్,ముజమ్మిల్ అహ్మద్,ప్రకాష్ అస్ఫాక్,పచ్చ శ్రీనివాస్,రఘు గౌడ్,ఓం ప్రకాష్ గౌడ్,మణికంఠ, మధుసూదన్ రెడ్డి,అల్లి శేఖర్,పుస్తకాల రాజు,పుస్తకాల బాలు,రవిందర్, కీర్తి,జగన్,మల్లేష్,పుస్తకాల శ్రీకాంత్,శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే నా బలం...ఆదరించండి

-రజాకార్ల పాలనకు వారసులుగా ఉన్న ఆ రెండు పార్టీలను ఓడించాలి - ఓడిపోతాననే భయంతోనే ప్రకాష్ గౌడ్ ఎంఐఎంతో కలిసి కుట్రలు

- బిడ్డగా వచ్చాను ఆశీర్వదించండి - డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం'బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 17):ఈ ఎన్నికల్లో ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నా చివరి శ్వాస వరకు సేవ చేస్తానని రాజేంద్రనగర్ భాజపా అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని కాచారం, మల్కారం,రామాంజపూర్,బోటిగూడ, కవేలిగూడ, సుల్తాన్ పల్లి, కేబిదొడ్డి, కవ్వగూడ గ్రామాల్లో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు చికెల వెంకటయ్య ఆద్వర్యంలో రోడ్ షో తో పాటు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగాతోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటేనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. కబ్జాలు,దౌర్జన్యాలతో సతమతమవుతున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి తనను గెలిపిస్తే ప్రశాంత వాతావరణం నెలకొనేలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్,భారాసలను నడిపేది ఎంఐఎం పార్టీయేనని ఆరోపించారు.పరుల భూములు కబ్జా చేసే వ్యక్తికి ఓట్లేస్తే ప్రజల భూములకు రక్షణ ఉంటుందా? అని ఆలోచించాలని ప్రజలను తోకల శ్రీనివాస్ రెడ్డి కోరారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ రాజేంద్రనగర్ అభివృద్ధికి పాటుపడుతున్న తనను గెలిపిస్తే ప్రజల కోసం పని చేస్తానన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు మూడు సార్లు ఓట్లు వేశారని, ఏనాడైనా ఇక్కడి ప్రజల గురించి ఆలోచించారా? దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఆయన చేసిందేమి లేదని విమర్శించారు.పొరపాటున ఆ రెండు పార్టీల్లో ఎవరు గెలిచినా ప్రజల రక్తం తాగుతారని చెప్పారు. రాజేంద్రనగర్ గడ్డపై ఏ జెండా ఎగరాలో మీరే తేల్చాలని ప్రజలకు పిలుపునిచ్చారు.సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా కేంద్ర పంపిన నిధులతో తామేంతో కష్టపడి సంపాదించిన సొమ్ములా భారాస నాయకులు గొప్పలు చెప్పుకోవటం సిగ్గు చేటన్నారు.రజాకార్ల పాలనకు వారసులుగా ఉన్న ఆ రెండు పార్టీలను ఓడించాలన్నారు.ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తోకల శ్రీనివాస్ రెడ్డి కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఓడిపోతాననే భయంతోనే ప్రకాష్ గౌడ్ ఎంఐఎంతో కలిసి కుట్రలు చేయడంతోపాటు ఓటుకు పది వేలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. బంగారు తెలంగాణ పేరుతో భారాస ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిందన్నారు.నీళ్లు నిధులు నియామకాల ఆకాంక్షల మీద ఏర్పడ్డ రాష్ట్రం కేవలం కేసీఆర్ కుటుంబానికే పరిమితమైందన్నారు.ఓట్లు, సీట్ల కోసం భారాస,కాంగ్రెస్,పార్టీలు ఎంతకైనా దిగుజారుతాయన్నారు.భారాస ముస్లిం ఓట్ల కోసం ఎంఐఎం పార్టీతో చీకటి ఒప్పందం చేసుకుందని ఆరోపించారు.

## అన్నెబోయిన్‌పల్లిని మాడ్గుల మండలంలోనే ఉంచాలి

– అన్నెబోయిన్‌పల్లి కాంగ్రెస్ నాయకులు కట్ట యాదయ్య



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): మాడ్గుల మండలం అన్నెబోయిన్‌పల్లి గ్రామాన్ని ఇర్విన్ కొత్త మండలంలో కలుపకుండ గ్రామస్థుల అభీష్టం మేరకు మాడ్గులలోనే కొనసాగించాలని అన్నె బోయిన్‌పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు కట్ట యాదయ్య కోరారు. ఎన్నికల అనంతరం ఇర్విన్‌ను కొత్త మండలంగా ఏర్పాటుచేయనున్నట్లు వెలువడుతున్న ప్రచారాల నేపథ్యంలో శుక్రవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తమ గ్రామాన్ని ప్రస్తుత మాడ్గుల మండలంలోనే ఉంచాలని ఇప్పటికే గ్రామస్థులంతా ముక్తకంఠంతో కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, జిల్లా కలెక్టర్ , సంబంధితాధికారులకు విన్నవించడం జరిగిందని తెలిపారు. అన్నెబోయిన్‌పల్లి గ్రామానికి ప్రధానంగా సరైన రోడ్డు వసతిలేక వర్షాకాలంలో గ్రామసమీపంలోని వాగులో వరదనీటి ఉధృతి మూలంగా నల్లగొండ జిల్లా కుర్మేడ్, మదునాపురం, రంగారెడ్డి జిల్లా కొల్కులపల్లి, నర్సాయపల్లి మీదుగా మాడ్గులకు చేరుకుంటున్నామని, అంతేగాకుండ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మసులుకొంటూ తమ గ్రామస్థుల బ్యాంకు సేవలకు కొల్కులపల్లి గ్రామీణ వికాస్ బ్యాంకుకు, వ్యవసాయశాఖ సేవలకు కొల్కులపల్లి రైతువేదికకు వస్తున్నట్లు తెలిపారు. అన్నెబోయిన్‌పల్లి గ్రామాన్ని ఇర్విన్‌లో కలిపితే వాగుపై వంతెన లేని కారణంగా కుర్మేడ్, మదునాపూర్, కొల్కులపల్లి, నర్సాయపల్లి, మాడ్గుల, బ్రాహ్మణపల్లి గ్రామాల మీదుగా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల కొరకు ఇర్విన్‌కు చేరుకోవాల్సి ఉంటుందని వివరించారు. ప్రభుత్వం తమ గ్రామాన్ని ప్రస్తుత మాడ్గుల మండలంలోనే ఉంచేలా చర్యలు చేపట్టాలని కట్ట యాదయ్య కోరారు.

## కాంగ్రెస్ తోనే పేదలకు న్యాయం

శ్రీరామ కాలనీలో కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 17): కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మాస్నా రవికుమార్.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు.పదేళ్ల బిజెపి,బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.చేయి గుర్తుకు ఓటేసి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్ధతుగా ఇంటింటి ప్రచారం

★ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించాలని

మాడ్గుల విజయడైరీ చైర్మన్ జెల్ల యాదయ్యగౌడ్, సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్‌లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 17): భారత రాష్ట్రసమితి కల్వకుర్తి అసెంబ్లీ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌కు మద్ధతుగా శుక్రవారం మాడ్గుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా విజయడైరీ చైర్మన్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు జెల్ల యాదయ్యగౌడ్ , గ్రామ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్‌ల ఆధ్వర్యంలో రెండు బృందాలు మండల కేంద్రంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన తొమ్మిదిన్నరేండ్ల కాలంగా అమలుచేసిన సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, ప్రభుత్వ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే ప్రజలంతా కారు గుర్తుకు ఓటువేసి బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా విజయడైరీ చైర్మన్ జెల్ల యాదయ్యగౌడ్, సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్‌లు మాట్లాడుతూ సర్పంచ్‌గా, బిసి కార్పొరేషన్ చైర్మన్‌గా, మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా సేవలందించిన బడుగు, బలహీనవర్గాల నేత గుర్కా జైపాల్‌యాదవ్‌కు ఈ దఫా ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించి కల్వకుర్తిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి సహకరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ తిరుమల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్నెపాక మహేష్, వార్డుసభ్యులు జెల్ల ఆంజనేయులుగౌడ్, గొల్లకురుమల సంఘం మండల అధ్యక్షులు ఎమ్మె శివరాజ్‌కురుమ, బిఆర్ఎస్ యూత్‌వింగ్ మండల ప్రధాన కార్యదర్శి పబ్బు శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు అన్నెపాక కుమార్, మద్దెల యాదయ్య, చిక్కుడు జంగయ్య, మద్దెల గణేష్, ఆంజనేయులు, ఎమ్మె బీరయ్య, కొనాపురం కృష్ణ, కొత్తపల్లి ముత్యం, జెల్ల మహేష్,గౌడ్, శ్రీకాంత్, ఎమ్మె లింగం, ముద్దం మహేష్, ఈరమల్ల రమేష్, కాట్ల శేఖర్, కాట్ల రాజు, కాస మహేష్, అంబల్ల రవి, దార విష్ణు, దుబ్బ శ్రీకాంత్, ,గడ్డం జంగయ్య, చిక్కుడు మహేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌నుండి బారిగా కాంగ్రెస్‌లో చేరికలు

### కండువలు కప్పిన ప్రసాద్, కొండల్‌రెడ్డిసుభాష్



మర్పల్లి మేజర్‌న్యూస్ (నవంబర్17)మండలంలోని పిల్లిగుండ్ల గ్రామానికిచెందిన సుమారు 50 మంది బిఆర్‌యస్ నాయకులు కాంగ్రెస్‌లో కొండల్‌రెడ్డి ,సుభాష్‌యాదవ్ ఆద్వర్యంలోకాంగ్రెస్ పార్టీ కండువలు కప్పి పార్టీలోనికిప్రసాద్ కుమార్ అహ్వానించారు. చేరిన వారు గొల్ల విఠల్,ఎర్రరాజు, గొల్లరాజు, లక్ష్మీనా రాయణ, లక్ష్మన్ ఛారి,మల్లయ్య ఆజంఅల్లి, గౌసోద్దీన్,అక్తార్,బేగరి నర్సింలుగౌండ్ల అంజనేయులు పాటు మరో 50మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి అయినాప్రసాద్‌కుమార్ గెలిపించుకోవాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ఆర్టీసీలో ఉద్యోగులది కీలక పాత్ర

### ★ పరిగి డిపో మేనేజర్ కరుణశ్రీ



పరిగి మేజర్ న్యూస్ (నవంబర్ 17)ః ఆర్టీసీ సంస్థను లాభాల బాటలో తీసుకెళ్లడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని పరిగి డిపో మేనేజర్ కరుణ శ్రీ అన్నారు. పరిగి డిపోలో సెప్టెంబర్ అక్టోబర్ నెలలో అత్యధిక ఆదాయ లక్ష్యాన్ని తెచ్చిన కండక్టర్లు, డ్రైవర్లు ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి సన్మానించారు. ఆమే మాట్లాడుతూ... సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు బాధ్యతా యుతంగా విధులు నిర్వహించడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ సంస్థ అభివృద్ధి కోసం చేస్తున్న ఉద్యోగులకు కృషి ఎంతో ఉందన్నారు. తమ ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు అవార్డులు అందజేసి సన్మానం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ సోమ్లు, అ సిస్టెంట్ మెకాని కల్ ఇంజనీర్ గౌస్ ఖాన్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు మద్దతుగా ప్రచారం

### ★ మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17)ః ప్రజలు బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని మరోసారి ఎమ్మెల్యే మెతుకు ఆనందును భారీ మెజార్టీతో గెలిపించాలని మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోమిన్ పేట్‌లో బి.ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకుకు మద్దతుగా మోమిన్ పెట్ లొ ఇంటింటికి కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వహించి మరోసారి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ను గెలిపించాలని వారు కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి అనుప్ రెడ్డి బాలు శ్రీకాంత్ రెడ్డి హరీష్ రెడ్డి కిరణ్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన మక్త యాదవ సంఘం సభ్యులు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 17):
చౌదరిగూడ గ్రామం మక్తకు చెందిన యాదవ సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీని వీడి గ్రామ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ ఆధ్వర్యంలో నగరంలోని మంత్రి నివాసంలో మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ముద్దం భాస్కర్, ముంత రంగయ్య, ఎం.యాదగరి, చింతపంటి కృష్ణ, జంగయ్య, నర్సింహ తదితరులు ఉండగా, పాల్గొన్న వారిలో ఉపసర్పంచ్ కె.మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు చింతపంటి లింగం యాదవ్, మేడ్చల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ భాను తదితరులు ఉన్నారు.

## మూడు రోజుల పాటు పిఓలు,ఏపిఓలకు

# మాస్టర్ ట్రైనర్లతో 2వ విడత శిక్షణ కార్యక్రమాలు

### ★ జిల్లా అదనపు కలెక్టర్, వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ



ట్రైనింగ్ కోసం గదులను పరిశీలిస్తున్న రాహుల్ శర్మ.

వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్17)ఃఎన్నికల విధుల నిర్వహణకు కేటాయించిన పిఓలు, ఏపీఓలకు ఈనెలలో మూడు రోజుల పాటు మాస్టర్ ట్రైనర్లతో రెండవ విడత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రైనింగ్ నోడల్ అధికారి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, మాస్టర్ ట్రైనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఈనెల 21, 22, 23 తేదీలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) లో వికారాబాద్ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ సిబ్బంది పిఓలు, ఏపీఓ లకు రెండవ విడత శిక్షణ తరగతులు నిర్వహించాలని, అలాగే ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఇక్కడే పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు సదుపాయం కల్పించాలని సూచించారు. శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఐదు గదులను, పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు ఐదు గదులను కేటాయించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ సమయంలో అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో శిక్షణ మరియు పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు గదులను పరిశీలించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, ట్రైనింగ్ నోడల్ అధికారి/ ఎంపీడీవో సత్తయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి / మర్పల్లి తహసిల్దార్ గణేష్, వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నిరూపేద దివ్యాంగుల్ని గుర్తించి వారికి ఆర్థిక సాయం చేస్తాం...

### ★ డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీ లక్ష్మి, పిఎన్ శ్రీనివాస్, కె.ఉదయ్



ఆర్థికసహాయం అందజేస్తున్న దృశ్యం.

వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్17)ః ప్రతి నిరూపేద దివ్యాంగుల్ని గుర్తించి వారికి ఆర్థిక సాయం చేస్తామని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీ లక్ష్మి, పిఎన్ శ్రీనివాస్,కె.ఉదయ్‌లు తెలిపారు.వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులందరూ స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగడానికి డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ మరియు సిడ్బి అధ్వర్యంలో జిల్లాలోని చిన్న చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలైనటువంటి దివ్యాంగులను గుర్తించి ,వారికి వారి ప్రతిభకు తగ్గట్టుగా వారు చేస్తున్న వ్యాపారాలను మరియు మెరుగైన జీవనోపాధిని పొందడానికి వికారాబాద్‌లో రెండు రోజులు ట్రైనింగ్ ఇచ్చారు.అర్హులైన దివ్యాంగులకు 25 వేల ఆర్థిక సహాయాన్ని 28మందికి ఇచ్చారుఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి ఎస్.రామేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## 'బీజేపీకి గంగపుత్రుల సంఘీభావం'

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి పూసరాజుకు గంగపుత్రులు సంఘీభావం తెలిపారు. బీజేపీ కార్యాలయంలో స్థానిక గంగపుత్రులతోపాటు నగరంలోని పలువురు గంగపుత్రనేతలు పూసరాజుకు మద్దతుపలికారు.వివిధ డివిజన్లలో గంగపుత్రులను సమావేశపరిచి మద్దతుకోరుతామన్నారు.కేంద్రప్రభుత్వం ఎన్ని జీవోలు జారీ చేసినా రాష్ట్రప్రభుత్వం వాటిని అమలు చేయకుండా గంగపుత్రులకు అన్యాయం చేసిందని ముషీరాబాద్ అభ్యర్థి పూసరాజు పేర్కొన్నారు.ముషీరాబాద్ నియోజకవర్గంలో ఉన్న తొమ్మిదికి పైగా గంగపుత్రుసంఘాలకు స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఎలాంటి ప్రయోజనాలు చేయాలేదని ఆయన ఆరోపించారు. గంగపుత్రులు ప్రతినియోజకవర్గంలో అభ్యర్థుల గెలుపునుప్రభావితం చేసే కీలకస్థితిలొ ఉన్నారని అన్నారు.గంగపుత్రులు ఐక్యంగా ఉండి తనను గెలిపించాలని పూసరాజు కోరారు.గంగపుత్రులేగాక బీసీలంతా బీజేపీకి మద్దతుగా నిలవాలని కోరారు.గంగపుత్రులకు ముఠాగోపాల్ ఏమీ ప్రయోజనాలు చేయలేదని పూసరాజు ఆగ్రహం వ్యక్తం చేసారు. బీఆర్ఎస్‌నేతలు, ఎమ్మెల్యేలు,మంత్రులు ఎవ్వరూసీఎంతో మాట్లాడే సాహసం చేయరని బీజేపీలో అలాకాదని,స్వేచ్ఛ ఉంటుందని సీఎంతో, పీఎం తోనైనా తమ సమస్యలను చెప్పిపరిష్కరించుకోవచ్చునని అన్నారు. చాట్లస దానం దం, గడప శ్రీహరి, చంద్రమౌళి(ముషీరాబాద్ బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జ్), శివరత్నం, పిల్లిశంకర్, మల్లేశం, సుధాకర్, చెర్క సంగీత,మంగిలిపల్లి సునిత, తాంద్ర లత,చంద్రప్రకాశ్,రాకేశ్,పూసశ్రీకృష్ణ, బుర్రరాజ్ కుమార్, మద్దూరి శివాజీ, ఆయుష్,ధర్మేంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వంధ్యత్వ సమస్యను అధిగమించండి

### - ఒయాసిస్ ఫెర్టిలిటీ డాక్టర్ కీర్తన
### - టోలిచౌకిలో గర్భం దాల్చిన తల్లులకు సత్కారం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : వంధ్యత్వ సమస్యను జంటలు అధిగమించాల్సిన అవసరం ఉందని ఒయాసిస్ ఫెర్టిలిటీ, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ వీ కీర్తన తెలిపారు. టోలిచౌకిలో గల ఒయాసిస్ ఫెర్టిలిటీలో ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చిన తల్లులందరినీ మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో 28మిలియన్లకు పైగా జంటలు వంధ్యత్వ సమస్యను కలిగి ఉన్నారన్నారు. వీరిలో మూడు శాతం మంది మాత్రమే సంతానోత్పత్తి సహాయాన్ని తీసుకుంటున్నారని పేర్కొన్నారు. భయాల నుంచి బయటపడాలన్నారు. ఈ సమస్యను అధిగమించడానికి సంతానోత్పత్తి నిపుణుల సహాయం తీసుకోవాలన్నారు. అవగాహన అత్యంత ఆవశ్యకమన్నారు. ఈ వేడుకలలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. కాబోయే తల్లులందరికీ నా హృా ఎదయపూర్వక అభినందనలు అన్నారు. మా నైపుణ్యం, నిబద్ధతతో ఈ సంవత్సరం చాలా మంది జీవితాలకు తల్లిదండ్రుల ఆనందాన్ని అందించగలిగామని తెలిపారు. అధునాతన చికిత్సలు అందుబాటులో ఉన్నప్పటికీ, చాలా మంది దంపతులకు టెక్నాలజీపై అవగాహన లేదని తెలిపారు. దీంతో చాలా మంది ఆశను వదులుకుంటున్నారని చెప్పారు. పీజీటీ (ప్రీ-ఇంప్లాంటేషన్ జెనెటిక్ టెస్టింగ్) అనేది ఒక అధునాతన సాంకేతికత అన్నారు. ఇది ఐవీఎఫ్ లో గర్భస్రావం ప్రమాదాన్ని తగ్గిస్తుందన్నారు. మేము ఎస్ఈటీ (సింగిల్ ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్) చేస్తామన్నారు. దీనిలో ఒక పిండం మాత్రమే స్త్రీ గర్భాశయంలోకి బదిలీ చేయనున్నామన్నారు. తద్వారా బహుళ గర్భాలు తగ్గుతాయన్నారు. ఏ జంటైనా ఒక సంవత్సరం తర్వాత గర్భం దాల్చకపోతే సంతానోత్పత్తి నిపుణుడిని సంప్రదించడం చాలా ముఖ్యమన్నారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ గురించిఒయాసిస్ ఫెర్టిలిటీ, సద్గురు హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్. సంతానోత్పత్తి చికిత్సలలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఉత్తమ పద్ధతులు, ప్రోటోకాల్‌లను తీసుకురావడం ద్వారా భారతదేశంలో పునరుత్పత్తి సంరక్షణను పునర్నిర్వచించింది. ఇది తల్లిదండ్రులకు స్నేహపూర్వకమైన 'వన్-స్టాప్' డే-కేర్ క్లినిక్‌ను అందిస్తుంది. ఇక్కడ సంప్రదింపులు, పరిశోధనలు చికిత్స అన్నీ ఒకే పైకప్పు క్రింద నిర్వహించబడతాయి. 2009లో ప్రారంభమైనప్పటి నుంచి ఒయాసిస్ అంతర్జాతీయ అనుభవం కలిగిన అనుభవజ్ఞులైన వంధ్యత్వ నిపుణుల బృాఎందం నేతృాఎత్వంలోని దాని అధిక నాణ్యత సేవల ద్వారా దాని అధిక విజయాలతో అద్భుతమైన ఖ్యాతిని పొందింది. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, జార్ఖండ్, గుజరాత్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలలో 33 పైగా కేంద్రాలకు విస్తరించింది.

## కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబాకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు నాయకురాలు, నాలుగూరి సాయిబాబా నివాసములో మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ కార్యకర్తలు ఉద్దేశించి సుఖశాంతులు ఉండాలని ఆయన కోరారు. అడ్డగుట్ట, తుకారాం గేట్, లోయ నగర్, లాలాపేట్, చిలకలగూడా, హమాల్ బస్తీ, కింది బస్తీ కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, లలిత, భారతి, రామలీల, దేవుడు వెంకట్, అంజి మనోహర్ బాబు, అడ్డగుట్ట శ్యామ్, ప్రసాద్, అరుణ్, స్వామి, బొట్టు రాజు, శ్రీనివాస్ ధర్మేందర్, మురళి నేరేడు కృష్ణ, బాబా, ఆంజనేయులు, సతీష్, ప్రమోద్, జుట్టు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీతోనే దేశానికి శ్రీరామ రక్ష: బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్

## - కుటుంబ పాలన మనకొద్దు - తుదిశ్వాస వరకు ప్రజా సేవలోనే





మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబర్ 15) : ప్రధాని నరేంద్రమోడీతోనే దేశానికి శ్రీరామ రక్ష ,మోడీ పీఎం అయ్యాక దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సరూర్ నగర్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు .స్థానిక కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్, అధ్యక్షులు సిద్దూ ముదిరాజ్ లతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ...నాడు బీజేపీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రసేనారెడ్డి వేసిన రోడ్లు, డ్రెయినేజీ తప్పా, కొత్తగా అభివృద్ధి చేసింది ఏమీ లేదని విమర్శించారు. పేదలకు అందాల్సిన డబుల్ బెడ్ రూమ్స్, పెన్షన్లు, రేషన్ కార్డులు 9 ఏళ్లుగా ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు .అందెల శ్రీరాములు యాదవ్. ప్రస్తుతం ప్రపంచ దేశాలు మనదేశం వైపు చూస్తున్నాయని, అందుకు నరేంద్రమోడీ తీసుకున్న సముచిత నిర్ణయాలేనని అభివృద్ధి, భద్రత, విద్య, వైద్యం తదితర రంగాల్లో అత్యున్నతస్థాయికి ఎదుగుతున్నదన్నారు. కుటుంబ పాలన మనకొద్దు. దేశంలో, రాష్ట్రంలో కుటుంబపాలనను ఇంటికి పంపుదమని భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ స్పష్టం చేశారు. యువత నాడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ పాలన సాగించిందని, స్వాగతం నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన చేస్తున్నదని విమర్శించారు. కుటుంబ పాలనంటే రాచరికం అభ్యర్థించారు. వస్తుందన్నారు. దీనివల్ల అభివృద్ధిలో వెనుకబాటు చోటుచేసుకుంటుందన్నారు. కాగ తాను కుటుంబ పాలనను ప్రోత్సహించనని చెప్పారు. ప్రజాసేవ, నిస్వార్థమైన సేవచేసే వారు నా దేశం రాజకీయం చేస్తారని వివరించారు. అటు రాష్ట్రంలో ఇటు జీవితం తెరిచిన పుస్తకమని భాజపా ఎమ్మెల్యే ప్రపంచదేశాలకు అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ చెప్పారు. పదవి ఉన్న.. లేకున్న తాను ప్ర జల్లో ఉంటూ రాజకీయాలు చేస్తున్నానని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆరుట్ల సురేష్, మధుసూదన్ రెడ్డి, సాతెల్లి నాగరాజు, జైన్ బాబు, కట్టెల శివ, కార్తీక్, జంగయ్య, సురేష్ ముదిరాజ్, త్రివేణి సహా బీజేపీ, బీజేవైఎం, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# అందెల సంక్షేమంలో బీజేపీ చేరిక



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబరు 17) : సర్దార్ పటేల్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి తూళ్ళ అనిల్ కుమార్ లు శుక్రవారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అందెల మట్లాడుతూ..కొంతమంది సభ్యులను కల్లి బొల్లి మాటలు చెప్పి యువజన సంఘ ఐక్యమత్యం పై దెబ్బ కొట్టాలన్న దురుద్దేశంతో కొంతమంది టిఆర్ఎస్ నాయకులు సంఘ సభ్యులను పిలుసుకొని లేని పోని మాయమాటలు చెప్పి రాత్రికి రాత్రే టిఆర్ఎస్ కండువాలు కప్పి మా కుటుంబంలో చిచ్చు పెట్టిన 48 గంటలు దాటకముందే తట్టుకోలేని తిరిగి ధర్మపూరితమైన కాషాయం కండువా కప్పుకొని సర్దార్ పటేల్ సంఘ ఐకమత్యానికి తుది శ్వాస వరకు పోరాడుతానని అందెల శ్రీరాములు సమక్షంలో బిజెపి పార్టీలో చేరి ఈ క్షణంలో సర్దార్ పటేల్ సంఘ భవనంలో అడుగుపెట్టబోతున్నాడు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎరుకాల శివకుమార్ గౌడ్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.






గండిపేట్, మేజర్న్యూస్ (నవంబర్ 17) : ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో చూపని శ్రద్ధ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు అక్రమ నిర్మాణాల పట్ల శ్రద్ధ వహిస్తున్నారని బీజేపీ సీనియర్ నాయకులు, కిస్మత్‌పూర్ మాజీ సర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తమ ప్రాంతంలో అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నారని తాము ఫిర్యాదు చేసిన వారం రోజులకు నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. బండ్లగూడ శిశు మందిర్ పాఠశాల ప్రాంతంలోని కృష్ణానగర్ కాలనీ ప్రధాన రహదారిపై కొత్త గా వైన్‌షాపును ఏర్పాటు చేసేందుకు భారీ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవన్నారు. ఇంటర్నేషనల్ పాఠశాలతో పాటు స్థానికంగా బస్తీలు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో వైన్‌షాపు వద్దని పలు కాలనీకి చెందిన ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు మున్సిపల్ కార్పోరేషన్ కమిషన ర్ టౌన్‌ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేశారన్నారు. కేవలం నోటీసు అందించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని కోరారు. కృష్ణానగర్‌కాలనీవాసులకు అండగా నిలుస్తామని తెలిపారు. నివాసాల మధ్యలో నుంచి వైన్‌షాపును తొలగించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో నిరసన చేస్తామని హెచ్చరించారు.

# మండలంలో ముమ్మరంగా ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

**-బ్రాహ్మణపల్లి గ్రామంలో పరిమితికి మించి మద్యం కలిగి వున్న వ్యక్తిపై కేసు నమోదు -18.63 లీటర్ల మద్యం స్వాధీనం, రైస్ మిల్లులు, గోదాముల తనిఖీ**

**-ఎన్నికల కోడ్ నిబంధనలు అతిక్రమించేవారిపై కఠిన చర్యలు తప్పవు : ఎక్సైజ్ సి.ఐ బద్యానాధ్ చౌహాన్**





మాడ్గుల, మేజర్న్యూస్ (నవంబర్ 17): మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో శుక్రవారం ఎక్సైజ్ సి.ఐ బద్యానాధ్ చౌహాన్ ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లితో పాటు మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి, బ్రాహ్మణపల్లి, మాడ్గుల, సంద్రాల్లగడ్డతాండ, తొడేలుగుండుతాండ, అవురుపల్లి గ్రామాలలోని హోటళ్ళు, రైస్ మిల్లులు , గోదాములను తనిఖీ చేయగా బ్రాహ్మణపల్లి గ్రామంలో కె. యాదయ్య అనే వ్యక్తి పరిమితికి మించి మద్యం కలిగి వున్నట్లు గుర్తించి అతనిపై కేసు నమోదుచేసినట్లు సి.ఐ బద్యానాధ్ చౌహాన్ వివరించారు. ఈ సందర్భంగా సదరు వ్యక్తి నుండి వివిధ బ్రాండ్‌లకు చెందిన 18.63 లీటర్ల మధ్యాన్ని స్వాధీనం చేసుకోగా అందులో ఐ.బి బ్రాండ్ కు చెందిన 180ఎం.ఎల్ వి 50 బాటిళ్ళు, ఓ.సి బ్రాండ్ కు చెందిన 180 ఎం.ఎల్ వి 21బాటిళ్ళు, ఓ.సి బ్రాండ్‌కు చెందిన 90ఎం.ఎల్ వి 65 బాటిళ్ళు మొత్తంగా 18.63 లీటర్ల మధ్యాన్ని స్వాధినం చేసుకోవడం జరిగిందని ఆయన వివరించారు. అదే విధంగా ఆయా మండలాల పరిధిలోని రైస్ మిల్లులు, గోదామ్ లను తనిఖీ చేసి వాటి నిర్వహకులకు ఎన్నికల కోడ్ నిబంధనలు క్షుణ్ణంగా వివరించడంతో పాటు ఎవరైన ప్రభుత్వ నిభంధనలకు వ్యతిరేకంగా మసులుకుంటే ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది. ఈ తనిఖీల్లో సి.ఐ బద్యానాధ్ చౌహాన్ వెంట ఆమనగల్లు ఎక్సైజ్ ఎస్.ఐ లు యాదయ్య, స్వప్న, కానిస్టేబుళ్ళు దశరథ్, నర్సింహ్మ, బాబు, సురేష్, లోక్యానాయక్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ గజ్జల రామచందర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 17); మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల రామచందర్ బిఆర్ఎస్ పార్టీని వీడి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఒక దళిత కార్పోరేటర్ అయిన నాకు బి.ఆర్.ఎస్ పార్టీలో ఆత్మగౌరవం కొరబడిందని నాపై రాజకీయ అణచివేత జరుగుతోందని గౌరవానికి ప్రతీక అయిన కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆసక్తిగా వచ్చి పార్టీలో చేరానని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ఇక్కడ ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ ఏ గెలుస్తుందని ఈసారి కూడా కాంగ్రెస్ గెలుస్తుంది పేర్కొన్నారు. ఆ గెలుపులో నా వంతు కృషి ఉండాలని ఆరు గ్యారెంటీ పథకాలు అణగారిన వర్గాలకు చేరుతాయని, కాంగ్రెస్ పార్టీలోనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు 43వ డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు ఆరు గ్యారెంటీలు ప్రచారం



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 17); కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ఆరు గ్యారెంటీ లు అనే అంశంపై మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ 26వ డివిజన్ లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అనే నినాదాన్ని ముందుకు తీసుకువెళ్లినట్లు బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు 26వ డివిజన్లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలు ప్రచారం చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మీర్పేట్ లో కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షుడు కామెడీ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ముమ్మారంగా సాగింది. ఈ ప్రచారంలో ఇంద్రమ్మ రాజ్యం మళ్లీ రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. కార్పొరేషన్ కార్పొరేటర్ వేముల నరసింహ వారి అనుచరులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. లేనిన్ నగర్ లో నున్న బిఆర్ఎస్ యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు. బి ఎం సి మేయర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, రమేష్ చౌహాన్, శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం, జంగారెడ్డి, అంజిరెడ్డి, రాంరెడ్డి, మనోహర్ రెడ్డి, రమేష్ నాయక్, యుగంధర్, మేరీ, సబితా, కమల, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి బేగంపేట్ , తిమ్మాపూర్ ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు



★ఆరు గ్యారంటీలు ప్రజలకు తెలియజేశారు

★ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు

★కే. లక్ష్మారెడ్డి కి గజమాలతో గ్రామస్తులు స్వాగతం పలికారు



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 17); ఇంటింటి ప్రచారంలో గ్రామస్తులందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డికి బ్రహ్మారథం పట్టారు. గజమాలతో స్వాగతం పలికారు. మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం బేగంపేట్ , తిమ్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో దిగిన కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం చేయడానికి వెళ్ళిన సమయంలో గ్రామస్తులు పూల దండలు గజమాలతో ఘనస్వాగతం పలికారు. గ్రామంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీని గెలిపించి అమ్ముడుపోయిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఏం చేసింది రైతుబంధు వచ్చిందా బంగారు తెలంగాణ వచ్చిందా అంటే రాలేదు అంటూ గ్రామస్తులు ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కెసిఆర్ ఇచ్చిన మాట తప్పాడు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలంటే మీకు గతంలో ఇచ్చిన భూములను కెసిఆర్ లాక్కోవడానికి చూస్తున్నాడు అలా కాకూడదు అంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించండి ఆ భూములను మీ సొంతం చేస్తూ పక్కా రిజిస్ట్రేషన్ చేయిస్తాము అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్ గ్యారంటీ లను హామీలను ప్రజలకు ప్రచారంలో విసిదీకరించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే పక్క అమలు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని మీర్పేట్ లో ఎందరో కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నందుకు ప్రజలందరూ భారీ మెజార్టీ తో గెలిపిస్తారని ఆయన అన్నారు. ఒకసారి అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వండి నిరుపేద కుటుంబాన్ని ఎల్లవేళ ఆదుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు



జడ్పీటీసీలు, వార్డ్ నెంబర్లు, మహిళా అధ్యక్షురాళ్లు మహిళలు కాలనీవాసులు గ్రామస్తులు గ్రామ పెద్దలు, అభిమానులు యువకులు వివిధ ప్రధాన తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యాయాదవ్





కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్17): కొత్తూరు మండలం తీగాపూర్ గ్రామంలో శుక్రవారం ముమ్మరంగా బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం చేశారు. ఎంపిటిసి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి వై.అంజయ్య యాదవ్ హాజరై మాట్లాడుతూ ప్రజలంతా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని కోరారు. అనంతరం పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, తీగాపూర్ సర్పంచ్ రమాదేవి రమేష్ , మాజీ జడ్పి వైస్ చైర్మన్ నగర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, నాయకులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి బిజెపి సర్పంచ్‌ల పై అసత్య ప్రచారాలు చేయడం సబబు కాదు : సర్పంచ్ మాసారం చంద్రయ్య గౌడ్



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబర్ 17): బిజెపి సర్పంచ్ లు ఉన్న గ్రామాలకు నిధులు ఇవ్వకుండా సర్పంచులు తమను సంప్రదించలేదని అసత్య ప్రచారాలు సబబు కాదని మాణిక్యమ్మ గూడ సర్పంచ్ మాసారం చంద్రయ్య గౌడ్ పేర్కొన్నారు . శుక్రవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ.. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి మాణిక్యమ్మగూడ గ్రామంలో ప్రచారంలో భాగంగా మాణిక్యమ్మగూడ గ్రామ సర్పంచ్ చంద్రయ్య మంత్రిగా నన్ను ఇప్పటిదాక అబివృద్ధి కార్యక్రమాలు, సమస్యల గురించి అడగలేదని, నన్ను సంప్రదించలేదని తనపై అబ్బదపు విమర్శల మాటలకు గ్రామ సర్పంచ్ చంద్రయ్య గౌడ్ స్పందిస్తూ మన మహేశ్వరం మండల నియోజకవర్గ వివిధ గ్రామాల సర్పంచులందరం కలిసి స్థానిక మంత్రి సబితారెడ్డి, జిల్లా పరిషత్ అనితారెడ్డిలను దాదాపుగా 10 ,15 సందర్భాలలో కలిసి గ్రామాలలో ఉన్న సమస్యల గురించి ప్రస్తావిస్తే కనీసం పట్టించుకున్న పాపాన పోలేరు అని వాపోయారు .సబితారెడ్డి మీరు మా గ్రామంలో ఉన్న మన భారత రాజ్యాంగం రచించిన మహనీయులు డా'బి'ఆర్ అంబేద్కర్ సాక్షిగా మరియు మా గ్రామ ప్రజానీకం సమిక్షంలో నేను మీతో చర్చకు సిద్ధం మీరు సిద్ధమా మీకు మమ్మల్ని విమర్శించే హక్కు లేదన్నారు.మీరు రాష్ట్రంలో ఇంత పెద్ద బాధ్యతలో ఉంటు ఇలాంటి మాటలు, వ్యాపార రాజకీయాలు చేస్తుండడం మీ విధేయతకే వదిలేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా నేను మా గ్రామంలో చేస్తున్నటువంటి వివిధ అబివృద్ధి కార్యక్రమాలు, సహాయ సహకారాలకు మా గ్రామ ప్రజల నుంచి మాకు వచ్చే మంచి స్పందన చూసి ఓర్వలేక ఇలాంటి అరోపణలు చేస్తున్నారని గత ఎన్నికల్లో మీరు ఏగుర్తు పార్టీపై పోటీ చేసి గెలిచి ఆ తర్వాత మీరు మీస్వార్థం కోసం పార్టీలు మారడం అది మీకే సాధ్యం.. అలా మాకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మేము నమ్ముకున్న బిజెపి పార్టీ సిద్దంతాల కోసం, మమ్మల్ని నమ్ముకున్న మా ప్రజల పక్షాన వారి ఆశయాల కోసం మాత్రమే మేము నిలిచి పోరాడుతున్నామని అన్నారు. కానీ మీ లాగ నమ్ముకున్న ప్రజలను మోసం చేస్తు భయభ్రాంతులకు గురిచేస్తు అధికారం చలాయించటం మాకు రాదని, మా గ్రామ ప్రజల పక్షాన పోరాడటం నా బాధ్యతగా అడుగుడుతున్న అసలు మా గ్రామంలో అర్హులైన పేదల సంక్షేమం కోసం మీరు ఎంత మందికి డబుల్ బెడ్ రూములు దళిత బిసి బంధులు ఇచ్చినారన్నారు. మా గ్రామ దళిత, బీసీ ప్రజానీకం పక్షాన నేను మా గ్రామ ప్రథమ పౌరుడిగా నా యొక్క బాధ్యతగా నేను మిమ్మల్ని అడుగుతున్న మా గ్రామంలో ఉన్న దళిత పేదలు జుట్టు పెంటయ్య, మేటి కుమార్, జుట్టు జంగయ్య, జుట్టు యాదయ్య,జుట్టు దేవయ్య,చేగూరు బుజ్జమ్మ,పుష్పమ్మ,జెన్నపల్లి రమేష్, వడ్డెమోని పెద్ద దావీదు, ఎర్ర రాంచంద్రి,ఎర్ర దర్శన్, జుట్టు దాసు, ఎర్ర ప్రమీల, శంకరయ్య, నర్సింహ, జెన్నపల్లి లక్ష్మమ్మ, ఇంకా సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దళిత సమాజం పట్ల మీరు చూపిస్తున్న సవతి ప్రేమ మా మాణిక్యమ్మగూడ గ్రామ ప్రజలు గమనిస్తున్నారన్నారు. దీనికి ప్రతి చర్యగా భారతీయ జనత పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించి మీకు తగిన బుద్ధి గుణపాఠం చెప్పడానికి మా గ్రామ ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని ఆయన అన్నారు.

# బీజేఎంసీలో అధికారులతో సమావేశమైన కమిషనర్ శరత్‌చంద్ర




గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 17) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలు 2023 లో భాగంగా ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లీలీప్ పంపిణీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌ల పంపిణీని బూత్ లెవల్ ఆఫీసర్ నిర్వహిస్తారని తెలిపారు. బీఎల్‌ఓలు స్వయంగా ప్రతి ఇంట్లోకి వెళ్లి సంబంధిత ఓటర్‌కు మాత్రమే ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌ను ఇవ్వాలన్నారు. మరణించిన, మైగ్రేట్ అయిన ఓటర్ సమాచారాన్ని సేకరించి సంబంధిత సూపర్ వైజర్లు ఆఫీసర్‌కు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో స్లిప్స్ పంపిణీ కార్యక్రమంఓ నవంబర్ 22 వ తేదీ సాయంత్రం వరకు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ గడ్డపై వీర్లపల్లి విజయం ఖాయం

## కొత్తూర్ మండలంలో గడప గడపకు కాంగ్రెస్‌లో ప్రజలకు కాంగ్రెస్ 6 గ్యారెంటీలు వివరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి



కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్17): పాలక ప్రభుత్వాల అసమర్ధ విధానాలతో విసుగుచెందిన అన్నివర్గాల ప్రజలు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం గట్టనున్నట్లు కొత్తూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గౌంగళ్ళ హరినాథ్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్ళినా కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజలంతా నీరాజనాలు పలుకుతున్నారని, ప్రజల ఆధరాభిమానాలతో షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొత్తూర్ మండలం మక్తగూడతండా, గుడితండా, రేఖ్యతండా, మల్లాపూర్ తండాలలో శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గౌంగళ్ళ హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేసే సంక్షేమ పథకాలతో పాటు తుక్కుగూడ విజయభేరి సభలో జాతీయ కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీలను ఆయన ప్రజలకు వివరించి కాంగ్రెస్‌కు ఓటువేసి గెలిపించాలని కోరారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్నివర్గాల అభ్యున్నతిని కాంక్షించి శుక్రవారం మెనిఫెస్టో



విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జిల్లెల రాంరెడ్డి, మాజీ ఎంపిపి వేణుగోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, ఉప సర్పంచ్ దయానంద్ గుప్త, కాంగ్రెస్ బి.సి సెల్ అధ్యక్షులు వడ్డే శేఖర్, గూడూరు గ్రామకమిటి అధ్యక్షులు సిద్ధు, మల్లాపూర్ తాండ అధ్యక్షులు నారాయణ, మాజీ ఎం.పి.టి.సి దర్శన్, మల్లాపూర్ సర్పంచ్ సాయిలు, నాయకులు రాజు నాయక్, రవినాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీనివాస్ నాయక్, గ్రామాల ప్రజలు, పార్ట శ్రేణులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం వస్తే ఇంటింటా సౌభాగ్యం

## కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 17 : అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండాను ఎగరేద్దామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే ఇంటింటా సౌభాగ్యం అని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఆమనగల్లు మండల పరిధిలోని .శెట్టిపల్లి, గౌరారం . కోనాపూరు. రాము నుంతల.గ్రామాల్లో విస్తృఎతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా.శెట్టిపల్లి గ్రామ సర్పంచ్ గోదాదేవి సత్యం ఆధ్వర్యంలో గ్రామంలో మహిళలు గ్రామస్తులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి మద్దతుగా ప్రచారంలో భారీ ఎత్తున పాల్గొన్నారుపాల్గొన్నారు.ఈ ఎన్నికల ప్రచారంలో నాయకులు కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జై కాంగ్రెస్..కసిరెడ్డి అంటూ కార్యకర్తలు నినాదాలతో . గ్రామాలలోహోరెత్తించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి .కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్‌లు .మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వాదం ఇవ్వాలని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీచేతి గుర్తుకు ఓటు వేసి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కల్వకుర్తిని అన్ని విధాలా అభివృఎద్ధి జరుగుతుందని ఓటర్లను అభ్యర్థించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ అరాచక పాలనను అంతం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. నిరుద్యోగులు, యువతకు ఉపాధి కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు పేరిట ఆయా వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. మాయ మాటలతో మోసం చేసిన బీఆర్ఎస్ ను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సూచించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల కోసం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినా పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో ఏ వర్గం ప్రజలకూ న్యాయం జరగలేదని తెలిపారు. కాంగ్రెస్ కు ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకుందామని, కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని, రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. తెలంగాణలో ఈ సారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ పోరాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వాలని, చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో . ఎంపీపీ అనిత విజయ్. మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి. ఉప సర్పంచ్ వెంకటయ్య. గ్రామ మాజీ సర్పంచ్ పెంటమ్మ నాయకులు. వెంకట్రావు. విక్రము. సాయిలు. నరసింహ. శ్రీను. అంజయ్య. పర్వతాలు. గణేష. చంద్రమౌళి. రామచంద్ర. సాయిలు. పెద్దయ్య. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే.... కష్టాలే

●50 యేండ్లు పాలించిన కాంగ్రెస్.. చేసింది శూన్యం

●ప్రభుత్వ భూములను కాపాడాను ●ఏ ఒక్కరికి అన్యాయం చేయలేదు

●అబ్దుల్లాపూర్మెట్ లో మంచి రెడ్డి రోడ్ షో







యాచారం మేజర్ న్యూస్ (నవంబర్ 17): కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు కష్టాలు తప్పవని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అబ్దుల్లాపూర్మెట్ మండలంలో పిగిలిపుర్. బాటసింగారం పీర్ల గూడెం. గుంతపల్లి .ఇనాం గూడ. లష్కర్ గూడ. సూరిమాయిగూడ. గండి చెరువు. మజీద్ పూర్. కొత్తగూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలో మంచి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. పూలమాలతో ఆయన సత్కరించారు. కార్యకర్తలు నాయకులు గులాబీ రంగు గా మార్చారు. అనంతరం పలు గ్రామాలలో సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ చేసింది ఏమి లేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలలో అభివృఎద్ధి చేసి చూపెట్టిందన్నారు. ప్రజలు మరొక్కసారి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి గెలిస్తే తోపుడు బండ్లు. భూకబ్జాలు. వ్యాపారస్తులు వివిధ రూపాల్లో వసూలు చేసే వ్యక్తిని ఆయన సభలో మాట్లాడారు. ఏ అభ్యర్థి ఇలాంటి వారు ప్రజలందరూ గమనించాలని కోరారు. గతంలో మల్రెడ్డి రంగారెడ్డి ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్నప్పుడు అబ్దుల్లాపూర్మెట్ ప్రజలని తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడని ఆయనపై విమర్శించారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి అనే నేను 15 సంవత్సరాలగా ప్రజల సహకారంతో ఎమ్మెల్యేగా గెలుపొందాను. నియోజకవర్గంలో ఏ ఒక్క వ్యాపారస్తుల్ని. రైతులని. రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఇబ్బంది పెట్టలేదని అన్నారు. ప్రభుత్వ భూములను న్యాయబద్ధంగా కాపాడాను అని తెలిపారు. ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా బాధ్యత తీసుకుంటానని వాగ్దానం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వద్దామని ప్రయత్నిస్తే ప్రజలే నష్టపోతారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృఎద్ధి వైపు బాటలు వేసిన చరిత్ర అని గుర్తు చేశారు. ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి పథకం కింద మహిళలందరూ లబ్ధి పొందాలని మహిళలతో గుర్తు చేశారు. రైతులకు రైతుబంధు. రైతు బీమా. రైతులను ఆదుకోవడంలో కేసీఆర్ దేశానికి ఆదర్శమని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నమ్మే పరిస్థితులు ప్రజలు లేరన్నారు. అందుకని ప్రజలు మోసపోకుండా కారు గుర్తుకు ఓటు వేసి అభివృఎద్ధి చేసిన మంచి రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు. ఎంపీటీసీలు. కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

## బెల్టు షాపులపై దాడులు..



ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 17 : ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆమనగల్లు ఎక్సైజ్ సి.ఐ బద్యానాధ్ చౌహాన్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బందితో కలిసి ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి, మాడ్గుల మండలం ఆర్కపల్లి, బ్రాహ్మణపల్లి, మాడ్గుల, సంద్రాల్లగడ్డ తాండ, తొడేలుగుండు తాండ, అవురుపల్లి గ్రామాలలో ముమ్మరంగా తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ తనిఖీల్లో బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కె.యాదయ్య అనే వ్యక్తి పరిమితికి మించి మద్యం అక్రమ నిల్వ వుంచినట్లు గుర్తించి అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. సదరు వ్యక్తి నుండి ఐ.బి బ్రాండ్ కు చెందిన 180 ఏమ్ ఎల్ 50 బాటిళ్ళు, ఓ.సి బ్రాండ్ కు చెందిన 180 ఎమ్ ఎల్ 21బాటిళ్ళు, ఓ.సి బ్రాండ్ కు చెందిన 90 ఎమ్ ఎల్ 65 బాటిళ్ళు మొత్తంగా 18.63 లీటర్ల మధ్యాన్ని స్వాధినం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆయా మండలాల పరిధిలోని రైస్ మిల్లులు, గోదామ్ లను తనిఖీ చేసి వాటి నిర్వహకులకు ఎన్నికల కోడ్ నిబంధనలు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఎవరైన ప్రభుత్వ నిభంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా నిల్వ ఉంచితే ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్.ఐ లు , సిబ్బంది పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



తుర్క యంజల్ . ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ (నవంబర్ 17) తూర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ గ్రామంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కొర్ర రమేష్ నాయక్ బిఆర్ఎస్ పార్టీని వీడి ఈరోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి గారి ఆధ్వర్యంలో 1000 మందితో భారీ ర్యాలీగా మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ హరిత ధనరాజ్ గౌడ్, టీపీసీసీ సభ్యులు చైర్మన్ డాక్టర్ వేణుధ రెడ్డి గారు,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బొక్క వంశీచందర్ రెడ్డి,దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొర్ర నాగరాజ్ నాయక్,కొర్ర తండా సర్పంచ్ లచ్చిరామ్ నాయక్, ఉపసర్పంచ్ లలిత పాండు నాయక్, మాజీ సర్పంచ్ లల్సింగ్ నాయక్,తుల్జా భవాని కాలనీ పెద్దలు కొర్ర ఖంద్య నాయక్, రాంకోటి, తుల్సిరామ్, శంకర్,లక్ష్మణ్,సర్దార్,రంజా, సీత,గోవిందా, నరేందర్, శ్రీను,శంకర్,మోహన్, రమేష్, వినోద్,బాబు,నవీన్, రాము,ఆనంద్. తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు స్లిప్పుల పంపిణీ



తుర్కయంజాల్,మేజర్ న్యూస్ (నవంబర్ 17):తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని అన్నీ పోలింగ్ కేంద్రాలలో, సంబధిత బూత్ స్థాయి అధికారులు,ఓటర్ స్లిప్పుల పంపిణీ చేస్తనట్లు, కమీషనర్ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కేంద్రాలు కోహెడ 197 నుండి 204 వరకు, తొర్రూరు 209 నుండి 213 వరకు, మునగనూరు 214 నుండి 218 వరకు, బ్రాహ్మణపల్లి 219 నుండి 220 వరకు, ఇంజాపూర్ 221 నుండి 226 వరకు, తుర్కయంజాల్ 227 నుండి 233 వరకు, రాగన్నగూడ 234 నుండి 242, వరకు కమ్మగూడ 243 నుండి 249, వరకు మొత్తం 72 పోలింగ్ కేంద్రాలు కలవు. ఇట్టి పోలింగ్ కి సంబంధించిన ఓటర్ స్లిప్పులు సంబంధిత బూత్ స్థాయి అధికారులు, ఇంటింటికి పంపిణి చేయుచున్నారు. కావున ఇట్టి అవకాశాన్ని అందరూ సద్వినియోగ పరుచుకుని,బూత్ స్థాయి అధికారుల లను సంప్రదించగలరని కోరారు .అదే విధంగా పురపాలక సంఘ పరిధిలో ఓటింగ్ శాతాన్ని పెంచుటకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కమిషనర్ పేర్కొన్నారు.

# పా లేశ్వర స్వామి శివాలయం గుడి వునర్ నిర్మాణం

●దాతలు విరాళాలు ఇవ్వండి ●పూజారి డేరంగుల నరసింహ



యాచారం మేజర్ న్యూస్ ( నవంబర్ 17): మండల పరిధిలో మల్కి జ్ గూడ గ్రామంలో పాలేశ్వర స్వామి శివాలయం గుడి వునర్ నిర్మాణం చేపడుతున్నట్లు పూజారి డేరంగుల నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సుఖ సంతోషాలతో ఉండాలని పురాతన దేవాలయాలు నిర్మిస్తున్నామని తెలిపారు. దాతలు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కలిసికట్టుగా కమిటీ సభ్యులతోపాటు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు ఆర్థికంగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొల్లం అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో న్యాయవాదులది కీలక పాత్ర

-న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకువస్తాం -ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కి గౌడ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదుల ఫ్రెండ్లీ మీట్ కార్యక్రమం శుక్రవారం వనస్థలిపురంలో జరగింది. కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది మధుయాష్కి గౌడ్ హాజరైయ్యారు. దాదాపు 4 వందల మంది న్యాయవాదులు స్వచ్ఛందంగా పాల్గొని తమ సమస్యలను యాష్కి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మధు యాష్కి గౌడ్ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన న్యాయవాదులకు న్యాయవాద రక్షణ చట్టం తీసుకోస్తాం అన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వానికే పట్టం కట్టండి

●సంక్షోభ పార్టీలను ప్రారదోలండి ●బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి

●దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలోనే ●3 గంటల కాంగ్రెస్ కావాలా 24 గంటల బిఆర్ఎస్ కావాలా





కందుకూరు మేజర్ న్యూస్ (నవంబర్ 17): దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి కోరారు. కేసీఆర్‌ది సంక్షేమమని, ప్రతిపక్షాలది సంక్షోభమని మంత్రి పేర్కొన్నారు. శుక్రవారం కందుకూరు మండలంలోని మాదాపూర్, కోలన్ గూడ, గుమ్మడివెల్లి, ఆకుల మైలారం, మీర్ ఖాన్ పేట్, అన్నోజిగూడ, గూడూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు చాలా కీలకమైనవని, ప్రజలు బాగా ఆలోచించి నిర్ణ యం తీసుకోవాలని కోరారు. ఎన్నో పథకాలను అమలు చేస్తున్న కారు పార్టీ ఇటువైపు ఉంటే.. ఎన్నికలు సమీపించగానే ప్రజల ముందుకు వచ్చి మొసలి కన్నీరు కార్చే కాంగ్రెస్,బీజేపీ మరో వైపు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు అనుసరిస్తుంటే, కేవలం మూడు నుంచి నాలుగు గంటలు వ్యవసాయ కరెంటు ఇస్తున్న కర్ణాటక మోడల్ ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం దివాళాకోరుతనానికినిదర్శనమని పేర్కొన్నారు.సాధ్యం కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మరో వైపు సందర్భం దొరికిన ప్రతీ సారి తెలంగాణపై విషం చిమ్ముతున్న మోదీ వైఖరిని కూడా అర్థం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా ఇచ్చిన మోదీ దేవుడని బి జె పి నాయకులు అంటున్నారని మండిపడ్డారు. ఇప్పటివరకు తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం చేసింది కేసీఆర్ అని, ఇకముందు చేయబోయేది కూడా కేసీఆరేనని పేర్కొంటూ మళ్లీ బి అర్ ఎస్ పార్టీని గెలిపించి కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని చెప్పారు. గ్రామిణ ప్రాంతాల్లో ఉన్న రైతులకు రైతుబంధు, రైతు బీమా కార్యక్రమాల్ని ప్రారంభించి రైతుల్ని ఆదుకున్న ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వమని పేర్కొన్నారు. రైతులకు కల్పిస్తున్న భీమా సౌకర్యం మాదిరిగానే ఇతరులకు ఐదు లక్షల కేసీఆర్ బీమా సౌకర్యాన్ని కల్పించబోతున్నారని మంత్రి పేర్కొన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలందరికి సన్న బియ్యం అందించబోతున్నామని మంత్రి తెలిపారు. ప్రతి పేద మహిళలకు నెలకు 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించబోతున్నామని, అదేవిధంగా 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. అసరా పెన్షన్ ను 5016 కు పెంచబోతున్నామనీ అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. అసైన్డ్ భూములు కలిగిన రైతులకు పట్టా భూములు కలిగిన రైతుల వలే పూర్తి హక్కులను కల్పించబోతున్నామని మంత్రి హామీ ఇచ్చారు. స్థానికంగా ఏర్పాటయ్యే వివిధ పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షులు జయేందర్, జడ్పిటిసి సభ్యుడు జంగారెడ్డి,మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్,పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహ రెడ్డి,సర్పంచ్ లు సాయిలు,గీతేశ్వరి గణేష్, కలమ్మ రాజు, జ్యోతి చంద్రశేఖర్, సరళమ్మ పాండు, ఇందిరమ్మ దశరథ, శ్రీలత శ్రీహరి, నరేందర్ గౌడ్,ఎంపీటీసీలు,పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,సొసైటీ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రేగడిచిల్కమర్రి యువకులు సింహం పార్టీలో చేరికలు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్ 17 ) : మండల పరిధిలోని రేగడి చిలుకమర్రి గ్రామ యువకులు కోవూరు వెంకటరెడ్డి ఆద్వర్యంలో బారీ ఎత్తున సింహం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువలు కప్పి ఆహ్వానించారు. శుక్రవారం కొందుర్గు మండల పరిధిలోని రేగడిచిల్కమర్రి, ఉమ్మెంత్యాల,లాలాపేట్, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, మాట్లాడుతూ... ప్రజలారా ఆశీర్వదిండండి అభివృద్ధి చేస్తాను అని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజల వద్దకే విష్ణువర్ధనరెడ్డి పథకాలు చేరుతాయని అన్నారు. ప్రజలందరు సింహం గుర్తుకు ఓటు వేసి అధిక మేజారిటితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే వెంకట్‌రెడ్డి, టి సుదర్శన్‌రెడ్డి, రాజుచారి, శ్రీకాంత్‌చారి, సురేష్, జే ప్రేమ్‌కుమార్, ఎన్ జగన్ రవి, ఎమ్ రామస్వామి, బాలరాజ్ తదితరులు పాల్గోన్నారు.

## రంగన్న గెలువును ఎవరు ఆపలేరు: మంగమ్మ శివకుమార్




తుర్కయంజాల్, మేజర్ న్యూస్( నవంబర్ 17):హస్తం గుర్తుకు ఓటు వేసి మల్ రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుర్క యంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మమంగమ్మ శివకుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగాశుక్రవారం పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి మద్దతుగా తుర్కయంజాల్ పరిధిలోని సూర్య సాయి నగర్ కాలనీ లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు.రంగన్న గెలువును ఎవరు ఆపలేరని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్, మున్సిపాలిటీ ఎస్. సి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్క కిషన్,ఎరుకలి రవి, శామల, వాణి,లోహిత్ రెడ్డి, శ్రవణ్, సుధీర్,మల్లేష్ ,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగాపనిచేయాలి

### ఇందిరమ్మ రాజ్యం రావాలి

### కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్ 17 ) : కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్,ఎల్లప్పగూడ, అయోద్యపూర్ తాండ కొందుర్గు, ఉమ్మెంత్యాల , లాలాపేట్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని అన్నారు. నిరంకుశ పాలనను తరిమికొట్టాలని అన్నారు. అవినీతి పాలనను పాలద్రోలలాని పిలుపునిచ్చారు. బడుగు బలహీన పేద ప్రజలు బాగుపడాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని తెలిపారు. పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపుకోసం సైనాకుల్లా తమ బాద్యతలను నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు వెళ్ళి ఆరు గ్యారంటి పథకాలను ప్రజలకు అందజేస్తామని వివరించారు. షాద్‌నగర్ గడ్డపైన వీర్లపల్లి శంకర్ గెలుపు ఖాయం అని పేర్కోన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి సాధ్యపడాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని తెలిపారు. ఇతర పార్టీల మాటలు నమ్మవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు తమ అముల్యమైన ఓటును హస్తం గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటితో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు కృష్ణారెడ్డి, గోవర్ధన్‌గౌడ్ రాములు గౌడ్, గోపాల్, యాదయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



కందుకూరు, మేజర్ న్యూస్( నవంబర్ 17): మహేశ్వరం నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి, జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ యండి అప్జల్ బేగ్ ఆధ్వర్యంలో నేదునూరు గ్రామ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దుల మల్లయ్య యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు గంగుల నిఖిత రాకేష్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అవినీతి పాలనను అరికట్టడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి, మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి,ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ ఆంజనేయులు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి వరికుప్పల బాబు, సీనియర్ నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్, వార్డు సభ్యులు ఎగిరిశెట్టి నర్సింహా, గడిగే రాములు గౌడ్, సిల్వేరు పరమేశ్వర్,అంకగాళ్ల దర్శన్, యండి శైబాజ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం కార్యదర్శిగా డిల్లీ శ్రీధర్



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబరు 17): కందుకూరు మండలంలోని లేమూరు గ్రామానికి చెందిన ఢిల్లీ శ్రీధర్ మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శిగా నియమించారు. శుక్రవారం మంత్రి సబితా ఇంద్ర రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న శ్రీధర్ మాట్లాడుతూ...నా పైన నమ్మకంతో పదవి ఇచ్చినందుకు సబితా ఇంద్రారెడ్డికి ఎల్లవేళలా ఋణ పడి ఉంటానని సబితా ఇంద్ర రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తానని భారీ మెజారిటీ తో గెలవడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మండల అధ్యక్షులు మన్నే జయందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ దేవరశెట్టి చంద్ర శేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు గంగాపురం లక్ష్మీ నరసింహారెడ్డి, అనేగోని అంజయ్య గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్ రెడ్డి, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘ నాథ్, రెడ్డి నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ చిర్ర సాయిలు సర్పంచ్ మంద సాయిలు, ఎంపీటీసీ కాకి రాములు, కుమార్, రైతు విభాగం అధ్యక్షులు సోలిపేట అమరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ సర్పంచ్ దేరంగుల జంగయ్య, సీనియర్ నాయకులు దేశం కృష్ణ రెడ్డి, గుల్వి జైపాల్, రాఘువేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై ఓటర్లకు అవగాహన

### మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 17 : ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ కోరారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 5, 12 వార్డులలో ఓటర్ చీటీలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఓటున్న ప్రతి ఒక్కరూ నవంబర్ 30 తేదీన శాసనసభ ఎన్నికల్లో విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. గతంలో జరిగిన ఎన్నికలలో తక్కువ ఓటింగ్ శాతం నమోదు కావడం జరిగిందని ప్రస్తుతం ఆయా పోలింగ్ బూత్ లలో ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తుందన్నారు. డబ్బు మధ్యానికి ఇతర ప్రలోభాలకు ఓటును అమ్ముకోకుండా ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్పి స్వాతి, బి ఎల్ ఓ నాగమణి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.